# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 54 | సోమవారం 24-02-2025 | పేజీలు : 12 | వెల-6


## జనసేన శాసనసభాపక్ష సమావేశం నిర్వహించిన పవన్ కల్యాణ్

**రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**

**సభలో అనుసరించాల్సిన విధివిధానాలపై పవన్ సమావేశం**

**హాజరైన జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాన్ని జనసేన ఎమ్మెల్యేలకు పవన్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. జనసేన శాసనసభాపక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల స్వాగతోపన్యాసం చేశారు. సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష?, మండలి బుద్ధ ప్రసాద్, మంత్రి దుర్గేష్ చట్ట సభల్లో తమ అనుభవాలు పంచుకున్నారు



## టీడీపీ నేత బీదా రవిచంద్ర కుమారుడి వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు

**నేడు రాష్ట్రంలో పలు చోట్ల టీడీపీ నేతల ఇంట శుభకార్యాలు**

**తిరుపతిలో నరసింహ యాదవ్ కుమారుడి పెళ్లికి చంద్రబాబు హాజరు**

**అనంతరం నెల్లూరు వచ్చిన చంద్రబాబు**







2019 జనవరి నాటికి ప్రభుత్వానికి 1.45 లక్షల ఫిర్యాదులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖ పరిష్కరించాల్సినవి కేవలం 13 వేలు. తాజాగా కూటమి సర్కారుకు 7.60 లక్షల ఫిర్యాదులు రాగా, అందులో ఒక్క రెవెన్యూవే 3.80 లక్షలు! ఇవన్నీ జగన్ సర్కారు చేసిన రీ సర్వే తప్పులే. వీటిని పరిష్కరించలేక కూటమి సర్కారు సతమతం అవుతూనే... తాను కూడా 'రీసర్వే' బాట పడుతోంది.


వివరాలు 2లో


**మళ్లీ రీ సర్వే పేరిట పాత తప్పులు.. నాడు జగన్ ప్రభుత్వంలో అడ్డగోలు సర్వే**

**ఇష్టానుసారం భూరికార్డుల మార్పు**

**సర్వే చేసిన 8,680 గ్రామాల్లో 3.80 లక్షల మంది రైతులకు సమస్యలు**

**కూటమి సర్కారుకు ఫిర్యాదుల వెల్లువ**

**వాటిని పరిష్కరించకుండానే మళ్లీ రీ సర్వే**

**ఏకంగా 670 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు**

**ప్రభుత్వ నిర్ణయంపై రైతులు, నిపుణుల విస్మయం**

**అనవసర ప్రయోగాలు అనర్థమని హెచ్చరిక**

**అవసరాన్ని బట్టే సర్వే చేయాలని సూచన**





వీజుహైు ˇద్దూదీడుగు ఉండి రీవిగా కనిపిణేఖి ˇంగోలు గితఖ్దిా ఉన్నాడంటాం. వీద్దుల్దో చీఁక జాతులు ఉ్న్నప్పట్చుకీˇంగోలు జాతి గితఖిలకు ఉ్న్న ్వకేజ్ ఇది. ్వఖెజ్దో న్మ్వహించాు ్లర్దో విజీూట్చునా 19 ాకం ˇంగోలు జాతి ఆజు ాూ.41 కోట్ల దీూ పలకడంతో చీందరి ద ృజ్టిని విశజ౦ంగా ఆకరితించాుు. చూడటానిక్చ ˇంగోలు గితఖిలు వీంత చీందంగా ఉంటాజ్పీూ, చీవి బర్దో దిగి కలబడ ాూ చీంత చీందంగా ఉంటుంది. ఇకˇంగోలు జాతి ఆజుల పూంగా చూణేఖి ాోజుకు 20లీట్ర్ల దీాలు ఇఖాఖిాు. చీుుుత, ాచ్చ గెలిచిు ఈ జాతి ఇంట జ్పూవతం తగ్గిదీళతోంది. ాట్చుక్చ ్ంత దొాకడ్ కష్టంగా ఉంది. వీట్చ ణయాక్షణ హైతులకు కష్టంగా జూరింది. కూటమి ్వపభీుత్వం ్వదీళత్సాహం చీందకదీళతˇంగోలు జాతి వీడ్ల జుుగడ ్వపశ్నాఁకజుజ్పీ ్వపజుూదం ఉంది. ఆకాొర్దో, కొజుుుల ాూప్దో విలక్షణత! విశ్థల్పూు కాళ్లు, ్పడ్డ్వట్చ ుదుూ, పెద్ద చ్పజులు, గంగడోలు, వీతఖిుూ ్హాపుూం. చిన్న్ఘుహం... ఇ్ాˇంగోలు జాతి గితఖిలకు వీన్నో్వపత్యకత్దో! ˇంగోలు జాతి పశ్శుజులకు జ్మ్మఖ్దుం ్వపకాశ్కం జ్దా గుండ్లకజు్మ పరీాహక ్వదీాంతం. ఆ ్వదీాంతర్దోని ఉలిచి, కూజుది తదితూ ్వగాజు్ల్దో ఈ జాతి పశ్శుజులు వీక్కుజుగా కనిపిఖాఖిాు. ˇకప్పుడు వీక్కడ పంద్లు జరిగినాˇంగోలు జాతి గితఖిద విజజీం. దీంతో ఈ జాతి ేూ ఖండాంతూాలకు ్యాపించింది. బలిష్టంగా ఉండటంతో దీాటు ఆూోగ్యంగా కూడా ఉంటాజీుని ేూ. చ్దాగే వీంత బూ్నా ైెక్కుచజీకుండా బండిన్దాగుతాుు.


-మిగతా 2లో


**ఖండాంతర ఖ్యాతి గడించిన ఒంగోలు గిత్త**

**పశుజాతిలో రారాజు'గా శతాబ్దాల కీర్తి**

**బ్రెజిల్ వేలంలో రూ.41 కోట్లు పలికిన ఒంగోలు ఆవు**

**రచ్చ గెలిచినా ఇంట తగ్గిపోతున్న జాతి**

**నేడు ఆదరణలేక మనుగడ ప్రశ్నార్థకం**

**రాష్ట్రంలో పోషకులూ, శిక్షకులూ కరువు**

**రూ.23 కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు**

**పూర్తి సంరక్షణకు 85 కోట్లు అవసరం**



## యాదాద్రి వాసునకు స్వర్ణగోపుర శోభ

వైభవంగా దివ్యవిమాన స్వర్ణగోపుర 'మహాకుంభాభిషేకం'

**ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి**

సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి దంపతులు

వేదాశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు

రాష్ట్రంలోనే ఎత్తయిన ప్రథమ స్వర్ణతాపడ గోపురం ఇదే

మార్చి ఫస్టు నుంచి బ్రహ్మోత్సవాలు

తెలంగాణ పల్లెవెలుగు

రాష్ట్ర ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన అద్భుతం ఆవిష్కృతం అయింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాదగిరిగుట్ట నారసింహుడి స్వర్ణగోపురాన్ని ఆవిష్కరించారు. అనంతరం కుంభ సంప్రోక్షణ పూజలు చేసి దివ్యవిమాన స్వర్ణగోపురాన్ని

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం... ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది



# రైతుబిడ్డ రాజసం!

పౌరుషానికి పెట్టింది పేరు. ఒంగోలు జాతి పశువులను గురించి తెలుసుకున్న బ్రెజిల్ దేశం తొలిసారిగా 1863లో తమ దేశానికి ఈ జాతి పశువులను దిగుమతి చేసుకుంది. 1950 ప్రాంతంలో కరవది గ్రామానికి చెందిన ఓ రైతు నుంచి ఒంగోలు జాతి ఎద్దును పెద్ద ధరనే చెల్లించి బ్రెజిల్ దేశస్థులు కొనుగోలు చేసి తమ దేశానికి ఓడలో తరలించారు. ఈ విషయం అప్పట్లో జనం గొప్పగా చెప్పుకొనేవారని పెద్దలు చెబుతుండేవారు. తొలుత బ్రెజిల్‌లో, అనంతరం పలు దేశాల్లో ఒంగోలు జాతి పశు సంపద అభివృద్ధి చెందుతూ వస్తోంది. ఇటీవల బ్రెజిల్‌లో నిర్వహించిన వేలంలో వియాటినా 19 రకం ఒంగోలు జాతి ఆవు రూ.41 కోట్ల ధర పలికింది.

**నవ నలుపులు ప్రత్యేకం** చక్కటి శరీర సౌష్టవం, రాజసం ఉట్టిపడే నడక ఒంగోలు జాతి గిత్తల ప్రత్యేకత. గిత్తల శరీరంపై తొమ్మిది భాగాల్లో నలుపు వర?ం ఉంటుంది. మేలుజాతి ఒంగోలు ఎడ్లను బేరం చేసేవారు ప్రత్యేకంగా దీనిని పరిశీలిస్తారు. ఎద్దు ముట్టే, తోక చివర భాగం, చెవి అడుగుభాగం, బొడ్డు, గిట్టల వెనుకభాగం, మోపురం, ఎద్దు మడి, కనుబొమ్మలు, వృషనాల కిందభాగంలో నలుపులను చూస్తారు. ఎద్దు శరీరంపై సుడులు ప్రత్యేకంగా ఉంటాయి. ఎద్దు నుదిటిపై, వెన్నెముకపై, తోక వద్ద, చంక వద్ద సుడులను బేరగాళ్లు ప్రత్యేకంగా చూస్తారు. తప్పు సుడులు ఉంటే ఆ గిత్తను సాకేందుకు రైతులు ఇష్టపడరు. గంగిరెద్దుల వారికి ఇస్తుంటారు.

**పది గిత్తలతో ప్రయోగాత్మకంగా..**ఒంగోలు ప్రాంతంలోని చదలవాడలో ఏర్పాటైన పశుఉత్పత్తి క్షేత్రంలో సెమన్ కోసం గిత్తలను పెంచుతున్నారు. గతంలో టీజర్ బుల్ మాత్రమే ఈ క్షేత్రంలో ఉండేది. ప్రస్తుతం ఇక్కడే పుట్టిన పది గిత్తలను తొలిసారిగా సెమన్ కోసం ప్రత్యేకంగా సాకుతున్నారు. రెండు నుంచి రెండున్నరేళ్లు ఉన్న ఈ గిత్తలు మరో ఏడాదిలో సెమన్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంటాయి. అయితే సెమన్ సేకరణ, నిల్వలకు సరైన ల్యాబ్‌లు ఈ క్షేత్రంలో లేవు. మరోవైపు గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో గత ఐదేళ్లూ ఒంగోలు గిత్తలు తమ విశిష'తను కోల్పోవాల్సి వచ్చింది. పోషణ కష్టం కావడంతో రైతాంగం వాటిని అమ్మేసుకోవాల్సిన పరిస్థితి!

**అక్రమ మార్గంలో బ్రెజిల్‌కు** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర దేశాలకు ఒంగోలు జాతి ఎద్దుల ఎగుమతిని నిలిపివేశాయి. దీంతో బ్రెజిల్ సహా పలు దేశాలకు చెందిన వారు ఒంగోలు ఎడ్లను స్థానికంగా కొనుగోలు చేసి గుజరాత్ రాష్ట్రంలో వాటి యాంబ్రియోలను (పిండాలు) సేకరించి వాటిని అక్రమ మార్గంలో వారి దేశాలను తరలిస్తున్నారు..! తద్వారా వారి వద్ద ఇప్పటికే వృద్ధి చెందిన ఒంగోలు జాతి పశుసంపదలో జన్యుపరమైన నాణ్యతను పెంచుకుంటున్నారు. అయితే, ఒంగోలు ఎద్దుల పుట్టినిల్లు అయిన ప్రకాశం జిల్లాలో యాంబ్రియో (పిండం) తయారీ కేంద్రం లేదు. గుంటూరు లాంఫాంల నుంచి నెల్లూరు జిల్లా చింతల దీవి నుంచి యాంబ్రియోలు సరఫరా అవుతుంటాయి.

**పడిపోతున్నఎద్దు బరువు** గతంలో ఒంగోలు జాతి గిత్తలు 1,300 కిలోలు ఉండేవి. వ్యవసాయంలో వాటి ఉపయోగం లేకపోవడం, వాటిని సాకడం రైతులకు వ్యయప్రయాసగా మారడంతో క్రమేపి వీటిని పెంచేవారి సంఖ్య తగ్గుతోంది. దీంతో క్రమేపి బరువు 1,100కు పడిపోతోంది.

**చంద్రబాబు చొరవతో..** ఒంగోలు జాతి పశుసంపదను పరిరక్షించేందుకు నాగులుప్పలపాడు మండలంలోని చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రాన్ని అప్పటి సీఎం చంద్రబాబు చొరవతో ఏర్పాటుచేశారు. 1980 వరకు ఈ క్షేత్రం ప్రకాశం జిల్లా రామతీర్థం వద్ద ఉండేది. ఆ ప్రాంతంలో గ్రానైట్ పరిశ్రమలు వృద్ధి చెందడంతో వేరొక ప్రాంతానికి తరలించాలని అప్పటి ప్రభుత్వం యోచించింది. ఈ క్రమంలోనే నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ వహించి, చదలవాడలో 200 ఎకరాలలో పశుక్షేత్రం ఏర్పాటు చేయించారు. ఇక్కడ ప్రస్తుతం 330 పశువులున్నాయి. మార్క్‌ఫెడ్ ద్వారా దాణా తెప్పిస్తారు. ఏటా విజయవాడకు చెందిన వీబీఆర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు ఇక్కడి పశువుల రక్తనమూనాలను సేకరించి టీబీజేడీ, తెప్టస్వారా, బ్రూసెల్లా లాంటి వ్యాధులకు గురికాకుండా పర్యవేక్షిస్తుంటారు. ప్రతి మంగళవారం పలు పరీక్షలు చేస్తారు. సరోగసి విధానం ద్వారా ఒంగోలు జాతి పశుసంతతి వృద్ధి చేస్తుండడం ఇక్కడ ప్రత్యేకత. అయితే, 2019లో వైసీపీ వచ్చిన తర్వాత ఈ క్షేత్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం పశు క్షేత్రంపై దృష్టి సారించింది. రూ. 23 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అయితే, పూర్తిస్థాయిలో ఒంగోలు గిత్తలను సంరక్షించాలంటే రూ. 85 కోట్లు అవసరం అవుతాయని వ్యవసాయ పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

**ఇది కదా పౌరుషమంటే..!** బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన రైతు పోపూరి శ్రీనివాసరావు ఒంగోలు జాతి ఎడ్లను పోషిస్తున్నారు. ఆయన వద్ద ఉన్న ఎడ్లు వందసార్లు బల ప్రదర్శన పోటీల్లో 60సార్లు పతకాలు గెలిచాయి. ఒకసారి తెలంగాణలో జరిగిన పోటీల్లో పతకం సాధించిన తర్వాత బ్రె జిల్‌కు చెందిన వ్యక్తి 3 జతల ఎద్దులకు రూ.1.80 కోట్లు ఇస్తానని ఆఫర్ ఇచ్చినా, శ్రీనివాసరావు అందుకు అంగీకరించలేదు. 'పశువులను అమ్ముకుని బతుకుతారు' అని ఆ వ్యక్తి ఎగతాళిగా మాట్లాడటం తనను బాధించిందని, అందుకే అమ్మలేదని శ్రీనివాసరావు చెప్పారు.

## మంచి మాట

నీలో ఉన్న స్నేహ గుణం అన్నది, నీ బలహీనత అయితే.. ప్రపంచంలో నువ్వు అందరికన్నా బలమైనవాడివని అర్థం.

**పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)**

## పాఠం నేర్పని పాపాలు

గత వైసీపీ ప్రభుత్వం రీ సర్వే చేయించడానికి ముందు రాష్ట్రంలో భూ సమస్యలు కొన్ని వేలల్లో ఉంటే... రీ సర్వే తర్వాత కొత్త సమస్యలు లక్షల్లో పుట్టుకొచ్చాయి. అంటే.. ఉన్నవాటిని పరిష్కరించకుండా కొత్తగా ఎన్నో రెట్లు సృష్టించారు. రీ సర్వేకు సంబంధించి కూటమి ప్రభుత్వానికి 3.80 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వం దీన్నో గుణపాఠంగా తీసుకుని ఆ తప్పులు సరిదిద్దాల్సింది పోయి చిత్రంగా అదే తప్పు చేస్తోంది. జగన్ సర్కారు చూపిన రీ సర్వే బాటలోనే పయనిస్తోంది. నాడు ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపడితే... కూటమి సర్కారు ఏకంగా 670 గ్రామాల్లో చేస్తోంది. జగన్ జమానాలో రీ సర్వే చేసింది ఇప్పుడున్న రెవెన్యూ, సర్వే అధికారులు, సిబ్బందే. మళ్లీ ఇప్పుడు సర్వే చేస్తోంది కూడా వారే. మారిందల్లా ప్రభుత్వం మాత్రమే. పాత తప్పులు కళ్లెదురుగా పెట్టుకుని... కూటమి ప్రభుత్వం అదే పనిచేసి సాధించేదేమిటో? రెవెన్యూ వ్యవస్థలో గుణాత్మకమైన మార్పు తీసుకురాకుండా అదే అధికారులతో భూ వివాదాలు ఎలా పరిష్కరిస్తుంది? అన్నది సామాన్య రైతులు, నిపుణుల ప్రశ్న. జగన్ సర్కారు నిర్వాకం వల్ల రైతుల సమస్యలు లక్షల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలంటే మళ్లీ సర్వే చేయాలి. కొలతలు వేశాక రైతులు ఆమోదించాలి. మళ్లీ చట్టబద్ధమైన వివిధ నోటిఫికేషన్లు ఇవ్వాలి. జగన్ రీసర్వే చేయించిన 8,680 గ్రామాల్లో భూ వివాదాలు పరిష్కరించాలి. దీనికి ఎంత సమయం పడుతుందో.. ఎప్పటికి పూర్తవుతుందో అంచనా వేయడం కష్టం. భూముల వద్దకు అధికారులను పంపించి ఒక్కో కేసును నిశితంగా పరిశీలించి పరిష్కరించాలి. ప్రభుత్వం వీటిపై దృష్టిసారించకుండా జగన్ బాటలో రీ సర్వే చేపట్టడం విమర్శలకు దారితీస్తోంది.

## నమ్ముకున్న కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచిన జననేత మా నల్లెల్ల కుమారన్న..



**ములుగు జిల్లా న్యూస్ .పల్లె వెలుగు ఫిబ్రవరి 23** కష్టకాలంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కి వెన్నుముక నిలిచినా యోధుడు. నిత్యం ప్రజలకోసం ఆరాటపడే గుండె ఆగిన రోజునా వారికీ నివాళ్లు అర్పిస్తున్నాం. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్.

ఈరోజు మన ప్రియతమా నాయకులు జనం కోసం ఆరాటం పడే జననేత ప్రజల సమస్య పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యలో వున్నా ప్రజా హృదయ విజేత మరపురాని మహానేత ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నల్లెల్ల కుమారన్న అన్న నువ్వు మా నుండి దూరమై నేటికి రెండు సంవత్సరాలు అవుతున్న నీ జ్ఞాపకాలు నీవు మాపై చూపిన ప్రేమానురాగాలు నీ ఆలోచన మీ విధానాలు మేము మరువలేక పోతున్నాము నువ్వు మా నుండి భౌతికంగా దూరమైనా నీ ఆశయాల సాధనకై నీవు చూపిన మార్గంలో ముందుకు సాగుతాము నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ మీ యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మాపై ఉండాలని మనసూర్తిగా కోరుకుంటూ . మీ

తమ్ముడులి పైడాకుల అశోక ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.

## పిఏ తండ్రి సంవత్సరీకానికి హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** ఆదివారం మణుగూరు లో మంత్రి గారి వ్యక్తిగత సహాయకుడు ( పి ఎ ) బండారి సతీష్ తండ్రి బండారి వెంకటేశ్వర్లు సంవత్సరికానికి హాజరై వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క మంత్రి వెంట పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



**కేసముద్రం, ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ధన్నసరి గ్రామంలో ఈనెల 26న నిర్వహించనున్న శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను ఆదివారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎస్సై మురళీధర్ రాజుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న, నర్రా అశోక్, కొసని శ్రీధర్, తండా మహేష్, నానబాల ఐలయ్య, సేవాలాల్ అందజేశారు.



## కేసముద్రంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.

### ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి పాదాభివందనం చేసిన పూర్వ విద్యార్థులు.



**కేసముద్రం, ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** పది సంవత్సరాల క్రితం కేసముద్రం స్టేషన్ లోని ఎస్ వి హైస్కూల్లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందరరేగా వారి అనుభూతులను ఒకరినొకరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. వారి మిత్రుడు సూర్య కు నివాళు లర్పించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలతో ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ అప్పటి విషయాలు విద్యార్థులతో పంచుకున్నారు. 2015-16 ఎస్సెస్సి బ్యాచ్ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాంద్, మల్లయ్య, వెంకటేశ్వర్లు, చారీ, మధు, నూర్జాహన్, నరేష్, సుధాకర్, మల్లేశం, నాగరాజు, విద్యార్థులు శిరీష, అంజలి, అనూష, జ్యోతి, మోహన్, సందీప్, రోహిత్, గగన్, మహేందర్, ప్రేమ్, రాకేష్, శ్యామ్ కుమార్, సురేష్, మహేష్, సందీప్, బి.వంశీ, ఎ.వంశీ, ఎన్. వంశీలు పాల్గొన్నారు.

## నేడు కేసముద్రంలో పర్యటించనున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కేసముద్రం, ఫిబ్రవరి 23 పల్లె వెలుగు :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు కేసముద్రం మండలంలో పర్యటించనున్నారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనకు రానున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్యాహ్నం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రఖ్యాతిగాంచిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మిర్చి యార్డును సందర్శించనున్నారు. అంతకుముందు అన్నారం గ్రామానికి చెందిన సింగర్ మానుకోట ప్రసాద్ గృహాన్ని సందర్శించనున్నట్లు బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత వెంట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ మహబూబాబాద్ శంకర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు.

## కల్వలలో నేడు బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం.



**కేసముద్రం, ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో సోమ, మంగళ వారాల్లో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించనున్నారు. నేడు ఉదయం 6 గంటలకు గ్రామ ప్రజలచే జలాభిషేకాలు, 7 గంటలకు గోపూజ, విఘ్నేశ్వర పూజ, స్థలశుద్ధి, బొడ్రాయికి జల, పంచామృతాభిషేకాలు, మండల పూజ మూల మంత్రములు, 10 గంటలకు హెూమములు, మధ్యాహ్నం 12 గంటలకు పూరా?హుతి, బలి ప్రధానం, కుంభోషేకం, పంచ భోజనము, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటలకు అమ్మవార్లకు బోనాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం విందు భోజనాలు చేసుకోవచ్చని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా న్యూస్.పల్లె వెలుగు ఫిబ్రవరి 23** ఈ రోజు వెంకటా పూర్ మండలం లోని నర్సాపూర్ గ్రామానికి వచ్చిన సొల్లేటి అలమ్మ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శంకరయ్య మరియు మాజీ సర్పంచ్ రాజబాబు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఇటీవల చనిపోయిన యూత్ కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క .



**ములుగు జిల్లా న్యూస్. పల్లె వెలుగు ఫిబ్రవరి 23** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని కంతనపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ వయసు 29 ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడుతూ చనిపోవడం జరిగింది అతని కుటుంబాన్ని ఈరోజు లితెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క వారిని పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని అద్దైర్యపడొద్దని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ త్వరలోనే కంతనపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది ఆపదలో సాపదలో ఎప్పుడు కూడా అండగా ఉండేది పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అని రోడ్లు ఇండ్లు ఇచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సారీ ఫంక్షన్ హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క .



**ములుగు జిల్లా న్యూస్. పల్లె వెలుగు ఫిబ్రవరి 23** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని కంతనపల్లి గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన చింత సుధాకర్ గారి కూతురు సౌమ్య గారి సారీ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించిన లితెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వనభోజనాలకు వెళ్లిన మేడారం పూజారులు



**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 23( పల్లె వెలుగు** తాడ్వాయి మేడారం మినీ జాతర ఫిబ్రవరి 12న మొదలై 15 వరకు ముగిసింది. గత 19వ తారీకు బుధవారం తిరుగువారం పండుగ ఘనంగా నిర్వహించారు. నేడు ఆదివారం పూజారులు వన భోజనాలకు వెళ్లారు. ఉదయమే లేచి గ్రామస్తులు తలంటు స్థానాల ఆచరించి, ఇండ్లను శుభ్రపరచుకొని, సమ్మక్క- సారక్క ఆలయాలను మళ్లి శుద్ధి చేస్తారు. అనంతరం గ్రామంలోని ముత్యాలమ్మ, బొడ్రాయి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనదేవతలకు కోళ్లు, ఏటపోతులు ఎదిరించి మొక్కి నైవేద్యం సమర్పిస్తారు. గ్రామంలో ఎలాంటి దుమ్ము, ధూళి, చీడ, పీడ పిశాసులు లేకుండా గ్రామంలోని అందరూ క్షేమంగా ఉండాలని మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం సమీపంలోని కంక వనంలోకి వెళ్లి వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు ఆరగించారు. దీంతో మినీ మేడారం జాతర పూర్తిగా పరి సమాప్త అయినట్లుగా పూజారులు భావిస్తారు.

# శివరాత్రి వేడుకల్లో పురాతన శివలింగానికి ప్రత్యేక పూజలు



## పూజాకార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వికరించండి ఆహ్వానితులు తాతిరెడ్డి విరారెడ్డి, గ్రామప్రజలు.

మర్రిపాడు ఫిబ్రవరి 23 : చారిత్రాత్మక పురాతన దేవాలయాలకు, పురాతన విగ్రహాల పుట్టినిల్లు అయిన నెల్లూరు జిల్లా అని పలువురి కవుల చేతిరాతలలో లికించబడ్డ కొన్ని నగ్నసత్యాలకు ప్రత్యక్ష రూపమే నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని పాత అల్లంపాడు గ్రామ సమీపాన స్వయంగా వెలసిన పురాతన శివలింగం అని చెప్పుకోవడంలో ఏమాత్రమూ అతిశయోక్తి లేదు. కాలక్రమేనా అప్పటి ఆచార వ్యవహారాలు ఆనవాయితీలు మరుగుడు పడుతున్న నేపథ్యంలో గ్రామస్తుల అందరి సహకారంతో గ్రామానికి చెరువలో ఉన్న వాగు పక్కన స్వయంగా వెలిసిన శివలింగాన్ని ఇటీవల గ్రామస్తులందరూ తిరిగి ప్రతిష్టాపన కార్యక్రమం మహోత్సవం చేసి తమ దైవభక్తిని చాటుకున్నారు.పాత అల్లంపాడు గ్రామంలో గ్రామపెద్దలు తాతిరెడ్డి వీరారెడ్డి మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 26 వ తేదీన తెల్లవారు జామున అభిషేకం నిర్వహించి పిమ్మటే నవరంజమేళాలతో గంగమ్మ దేవత దగ్గరనుండి గంగజాలం తో అభిషేకం నిర్వహించబడునని తదుపరి స్వామివారి పూజా కార్యక్రమాలకు విచ్చేసే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ అదేవిధంగా శివరాత్రి పండుగ నాడు రాత్రి 12 నుండి 108 లీటర్ల పాలతో



ప్రత్యేకమైన లింగోదవే అభిషేక మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడును అని కావున భక్తులందరూ పై పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ప్రతీ ఒక్కరూ తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమ శివుని యొక్క ఆశీస్సులు పొందగలరని వారు కోరారు.

## వివాహాలములకు హాజరైన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 23రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ పట్టణంలో పలు వివాహాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి,జెడ్పిటిసి రాజకుమార్, డోన్ మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్,డోన్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, యూత్ లీడర్ రాజవర్ధన్, సుబ్బారెడ్డి,పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిఫిన్ సెంటర్లలో అరటి ఆకులు వాడండి

### -ప్రజల ప్రాణాలు కాపాడండి

### -జిల్లా అధ్యక్షుడు చింతలపల్లె సుధాకర రావ్

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23 .పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని పలు ద్వితీయ -త్రతీయ శ్రేణి హొటళ్ళు, తోపుడు బండ్లపై టిఫిన్ సెంటర్లలో అరటి ఆకులు బదులు నిషేధిత ప్లాస్టిక్ వాడుతున్నారని, వేడి వేడి పదార్థాలను పెట్టి ప్లాస్టిక్ పెట్టడంతో, ఆ ప్లాస్టిక్ వేడి వేడి పదార్థాలకు అంటుకొని పదార్థాలతో కరిగి పోవడం, అదే పదార్థాలు తినడం వల్ల క్యాన్సర్ వస్తుందని కనుక నంద్యాల మునిసిపల్ కమిషనర్ కనీసం టిఫిన్ సెంటర్లలో వాడే ప్లాస్టిక్ ను వాడకుండా చూడాలని, ప్లాస్టిక్ స్థానంలో అరటి ఆకులు వాడేలా సంబంధిత అధికారులకు -సిబ్బందికి ఆదేశాలిచ్చి ఆచరణలోకి తేవాలని బి.సి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చింతలపల్లె సుధాకర రావ్ కోరడమైనది, తూ తూ మంత్రంగా ఒకటి -రెండు రోజులు దాడులు జరిపి, తర్వాత గాలికి వదలడం కాదు కంటిన్యూగా రెండు నెలల పాటు ప్రతి రోజూ దాడులు జరిపితే బాగుంటుందని, నంద్యాల ప్రజల ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు. ప్లాస్టిక్ హొల్ సేల్ అమ్మకాలు జోరుగా సాగిస్తున్నారని, వారి వద్ద మునిసిపల్ సంబంధింత అధికారులు -సిబ్బంది మామూళ్లు తిని అమ్మకాలను ప్రోత్సాహిస్తున్నారని చింతలపల్లె అన్నారు.



వారంలోగా నంద్యాల పట్టణంలోని టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాలను నంద్యాల మునిసిపల్ కమిషనర్ ఆపలేకపోతే, మునిసిపల్ రీజనల్ డైరెక్టర్ మరియు సంబంధిత మంత్రికి ఫిర్యాదు చేస్తానని చింతలపల్లె హెచ్చరించడమైనది.

# ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలి.





### ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.

### దేవనకొండలో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఎస్. మునెప్ప డిమాండ్.

### ఆశ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా నూతన కమిటీ ఎన్నిక

దేవనకొండ:- .పల్లె వెలుగు ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. మునెప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.రమీజాబి, జిల్లా నాయకులు ఎమ్. నరసరావు లు డిమాండ్ చేశారు. ఈసందరరేగా ఆదివారం దేవనకొండ నందు ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు డి. రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ... ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యాప్ లలో సమాచారాన్ని అప్లోడ్ చేయడానికి కనీసం 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. ఏ.ఎన్.ఎం,జి.ఎన్.ఎమ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఉద్యోగ సర్వీసును అప్రెంటిస్ గా పరిగణించి ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, నెలకు పెన్షన్ 10 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆశా కార్యకర్త డ్యూటీలో మరణిస్తే ఎక్స్గ్రేషియా 5 లక్షలు చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన ఆశాల దహన సంస్కారాలు ఖర్చులకు గాను 20 వేలు ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రమాద బీమా 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసీ, టీబి, కరోనా అలవెన్స్ బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు క ృష?మూర్తి, ఆశ యూనియన్ నాయకులు తులసమ్మ, రాధిక,రాధ, నాగవేణి,అరుణ, సువర?, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, క ృష?వేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి,మీనా, వరలక్ష్మి,రామక్క,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతన జిల్లా కమిటీ ఎన్నిక. డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎం.నరసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి.రాధ,ప్రధాన కార్యదర్శిగా డి. రమీజాబి, సహాయ కార్యదర్శులుగా రాధిక, దీనమ్మ, అధ్యక్షులుగా డి. దస్తగిరమ్మ,ఎమ్. తులసమ్మ, చాంద్ బి కోశాధికారిగా ఎం. నాగలక్ష్మి లతోపాటు 28 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్





## ఎంజేపీ టీచర్ దేవులపల్లి రమేశ్ కు ప్రశంసలు


తెలంగాణ సాహిత్య అకాడమీ
తెలుగు భాషా చైతన్య సమితి
(Regd. No. 41/13)
ప్రశంసాపత్రం
దేవులపల్లి రమేశ్ గారు
మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు , నంగునూర్, సిద్దిపేట
మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి (1925-2025) సందర్భంగా నిర్వహించిన "దాశరథి సాహిత్య సమాలోచన - 15" లో భాగంగా, "దాశరథి గజల్స్" అనే అంశంపై డాక్టర్ గడ్డం శ్యామల గారు చేసిన ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందిస్తూ అందించిన ప్రశంసాపత్రం.
తేది: 22.02.2025

సిద్దిపేట,నంగునూర్,ఫిబ్రవరి 23.పల్లె వెలుగు ):దాశరథి సాహిత్య సమాలోచన"15" లో భాగంగా "దాశరథి గజళ్ళు" అనే అంశంపై డాక్టర్ గడ్డం శ్యామల చేసిన ఉపన్యాసంలో పాల్గొన్న, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు దేవులపల్లి రమేశ్ ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, తెలుగు భాషా చైతన్య సమితి, అధ్యక్షులు,పి.బడేసాబ్,డా.ఎల్ల కల్లేష్, అభినందిస్తూ అంతర్జాలం ద్వారా పంపిన ప్రశంస పత్రాన్ని కవి,రచయిత,దేవులపల్లి రమేశ్ అందుకున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో మహాకవి దాశరథి క ృష?మాచార్య శత జయంతి ఉత్సవాలు(1925-2025) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు, సాహిత్య మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### 10 సం బాలుడు మృతి ...!

### శోకసంద్రంలో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు

ఆదోని ప్రతినిధి, ఫిబ్రవరి 23( పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని క ృష? గుడి దగ్గర తండ్రి కొడుకు బైక్ పైన ప్రయా ణిస్తుం డగా లారీ ఢీకొట్ట డంతో 10సం ఆదిత్య నారాయణ అక్కడికి అక్కడే మ ృతి చెందాడు...



# జీవితం ఇంతేనా?

మంత్రాలయం ఫిబ్రవరి 23 పల్లె వెలుగు (ప్రతినిధి) నీతోటి వయస్సు వారి సంఖ్య క్రమక్రమంగా తగ్గిపోతూ ఉంటుంది. నిన్ను 'అరే,ఒరేయ్' అని పిలిచే స్నేహితులు ఒక్కొక్కరూ రాలిపోతూ ఉంటారు. నీకు అప్పటివరకూ అండగా ఉన్న నీతల్లిదండ్రులూ, అమ్మమ్మా, నాయనమ్మా, తాతయ్యలూ ఎప్పుడో నిన్ను వదిలేసి వెళ్ళిపోయారు.బయటకు రాలేని నిస్సహాయతతో నీ స్నేహితులు, ఇళ్ళల్లో విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు. నీముందు నిక్కర్లేసుకుని తిరిగిన పిల్లలందరూ ఇప్పుడు యుక్త వయస్సులోకి వచ్చి, నీచుట్టూ చాలా హడావిడిగా తిరుగుతూ ఉంటారు. నీతో మాట్లాడే సమయం కూడా వారికి ఉండదు. నీజీవితంలో నువ్వు ఎన్నో సాధించి ఉండ వచ్చు నీ కీర్తి నాలుగుదిక్కులా ప్రసరించి ఉండొచ్చు గాక. కానీ ప్రస్తుతం దాన్ని ఎవరూ గుర్తించరు. నీ మీద స్పాట్లైట్ ప్రసరించటం మానేసి చాలా కాలం అయిపోయి ఉంటుంది. ఈ సొసైటీ నీగురించి పట్టించుకోవటం మానేసి చాలా కాలం అయివుంటుంది.. నీలాంటి వ ృద్ధుడెవరో నీకు అప్పుడప్పుడూ ఫోన్ చేసి మాట్లాడుతూ, ఇంట్లో తన అవస్థలను చెప్పుకుంటూ ఉంటాడు. నీ అమూల్య అభిప్రాయాల్ని చెప్పటానికి ఒక శ్రోత ఈ ప్రపంచంలో దొరికిన సంతోషం, నిన్ను తబ్బిబ్బు చేస్తుంది.అర్ధరాత్రి ఏనొప్పితోనో నీకు మెలకువ వస్తుంది. పక్క గదిలోని వారికి నిద్రా భంగం చేయాలా వద్దా! అన్న ఆలోచనతోనే తెల్లవారు తుంది. పక్క మీద గంటలు, రోజుల తరబడీ పడుకుని ఉండటం దిన చర్య అవుతుంది. పుట్టిన కొత్తలో నెలల తరబడీ, పక్క మీద శిశువు కదలకుండా ఎలా ఉంటుందో, తిరిగి అదే స్థితి సంభవిస్తుంది. ఒకటే తేడా ఏమిటంటే, చిన్నప్పుడు ఆలనా పాలనా చూసు కోవటానికి తల్లి ఉంది. ఇప్పుడెవరూ లేరు. అప్పుడప్పుడూ వచ్చి పలకరించే కూతురూ, తప్పదన్నట్లు సేవలు చేసే కోడలూ. నీఅద ృష్టం బాగా లేకపోతే, అనాథాశ్రమంలో వారు కూడా ఉండరు. నువ్వు కొద్దిగా, ఎక్కువ తిన్నా, అసలు తినక పోయినా, మెడిసిన్ చదివిన డాక్టర్లలాగా నీపిల్లలు నీకు సలహాలు ఇస్తూ ఉంటారు. ఒళ్ళు వెచ్చ బడితే చలిలో తిరిగావనీ, జలుబు చేస్తే చన్నీళ్ళ స్నానం చేశావనీ, కాళ్ళు నొప్పులు పెడితే గుడికి ఎందుకు వెళ్ళావనీ, నిన్ను మందలిస్తూ ఉంటారు. నిద్ర లేచేసరికి అకస్మాత్తుగా ఏజలుబో, కీళ్ళ నొప్పులో ప్రారంభమౌతాయి. బాత్ రూంలో పడటం, కాళ్ళు విరగటం, జ్ఞాపకశక్తి నశించటం, ఆసుపత్రికి వెళ్ళినప్పుడు డాక్టర్ చాలా క్యాజువల్గా ఏదో వ్యాధి అని చెప్పటం, మొదలైనవన్నీ, జీవితంలో భాగమైపోతాయి. నీది మరీ మధ్య తరగతి కుటుంబం అయితే, నువ్వు సంపాదించిన డబ్బును ఆసుపత్రి ఖర్చుల కోసం ఖర్చు పెట్టాలా? చూసీ చూడనట్టు నీ మరణం కోసం వేచి ఉండాలా? అన్న ఆలోచనతో, నీ పక్క గదిలో నీవాళ్ళు చర్చిస్తూ ఉంటారు. ఇవి వినడానికి చేదుగా ఉన్నా, పచ్చి నిజాలు! ఇలా ఎందుకు జరుగుతుంది? అంటే, ఇక నీఅవసరం తీరింది కాబట్టి నీఅవసరం ఇక వుండదు కాబట్టి. ఇక్కడ తరిగింది క ృతజ్ఞత, ప్రేమ, అభిమానం పెరిగింది క ృతఘ్నుత, నిర్లజ్జ, అమానుషం.మీచుట్టు ప్రక్కల ఉన్న మీకు తెలిసిన పెద్దవారి దగ్గరకు తరచుగావెళ్తూండండి. వారి మాటలు విసుగులేకుండా వినండి. వారికి మీ ప్రేమను పంచండి. వీలైతే చిన్న చిన్న సహాయాలు చేస్తూ ఉండండి.

## ఎండిన చెట్టు కొమ్మలో భారీ తేనెపట్టు.. తెరచి చూడగానే..! షాకింగ్

మంత్రాలయం ఫిబ్రవరి23 పల్లె వెలుగు (ప్రతినిధి) తాజాగా ఓవ్యక్తి చెట్టుకొమ్మ మధ్యలోని భారీగా తేనెను సేకరించాడు. ఎండిన చెట్టు కొమ్మను రెండుగా చీల్చి నప్పుడు అందులో భారీగా తేనెపట్టు కనిపించింది తేనెలో పోషకాలు సమ ృద్ధిగా ఉంటాయి. ప్రతిరోజు తేనె తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే ఈరోజుల్లో స్వఛమైన తేనె



లభించడం చాలా కష్టమైపోయింది. సహజసిదధమైన తేనె కావాలని చాలా మంది ప్రయత్నిస్తుంటారు. తేనెను సేకరించడం అంత సులువు కాదు. కొందరు అటవీ ప్రాంతాల్లో ఎత్తైన చెట్లు, కొండల మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో తేనెను తీస్తుంటారు. ఈవీడియోలు తరచూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. అయితే తాజాగా ఓ వ్యక్తి చెట్టు కొమ్మ మధ్యలోని భారీగా తేనెను సేకరించాడు. ఎండిన చెట్టు కొమ్మను రెండుగా చీల్చినప్పుడు అందులో భారీగా తేనెపట్టు కనిపించింది. ఇప్పుడు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఈ వైరల్ వీడియోని సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేశారు. వీడియోలో, ఓవ్యక్తి ఎండిన చెట్టుకొమ్మను రెండుగా వేరు చేశాడు. చెట్టుకు రెండు వైపులా భారీ సంఖ్యలో తేనెటీగలు ఉన్నాయి. కొమ్మ మధ్య భాగం పూర్తిగా తేనెపట్టులతో నిండిపోయి ఉంది. తేనెను నిల్వ చేయడానకి, పిల్లల పెంపకానికి తేనెటీగలు పెద్ద పెద్ద తేనెపట్టులను నిర్మించాయి. వీడియోలో కనిపించిన వ్యక్తి తేనెటీగలు కుట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. చేతులకు ఎలాంటి తొడుగులు ధరించలేదు. పెద్ద సంఖ్యలో ఉన్న తేనెటీగలు కుడితే చాలా ప్రమాదం ఎదుర్కోవాల్సి వస్తుంది. కానీ అతను నిరర్యంగా తన పని చేసుకుంటున్నాడు. ఆశ్చర్యకరంగా, అతన్ని ఏ ఏ సమయంలోనూ తేనెటీగలు కుట్టలేదు. వైరల్గా మారిన వీడియో ఈఇన్స్టాగ్రామ్ వీడియో తెగ సర్క్యులేట్ అవుతోంది. ఐదు రోజుల క్రితం అప్లోడ్ అయిన వీడియోకి ఇప్పటి వరకు 43 లక్షల వ్యూస్ వచ్చాయి. ఏకంగా 11 లక్షలకు పైగా లైక్స్ లభించాయి. చాలా మంది ఈ వీడియోని షేర్ చేస్తున్నారు. తమ అభిప్రాయాలను కామెంట్ సెక్షన్లో పంచుకుంటున్నారు

## ఆకాశంలో విమానం కంటే ఎక్కువఎత్తులో వెల్తూ దారి గుండా తెల్లటి పొగ

మంత్రాలయం ఫిబ్రవరి 23 పల్లె వెలుగు (ప్రతినిధి) విమానం తెల్లని పొగను వదులుతూ వెళ్ళేది ఏమిటి? మామూలు అయితే విమానంకి వెనకాల అలా పొగ ఉండదు కదా. విమానం ఆకాశంలో చాలా ఎత్తులో ఎగురుతూ ఉన్నప్పుడు తెల్లటి చారలను మనం చూస్తుంటాం. భూమికి తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు ఇవి మనకు కనిపిం చవు. ఈ



తెల్లటి రేఖలు చాలా సేపటి వరకూ అలాగే ఉంటాయి. ఇలా వచ్చే రేఖలను చాలా మంది విమానం నుంచి వచ్చే పొగగా భావిస్తారు. అయితే అందులో నిజం లేదు. నిజానికి ఇది విమానం లేదా, హై స్పీడ్ జెట్ల నుంచి వచ్చే ఆవిరి. హై స్పీడ్ జెట్లు విడుదల చేసే ఈ ఆవిరిని చూసి మనం పొగగా భావిస్తాం. భూమికి చాలా ఎత్తులో విడుదల చేసే ఈ ఆవిర్లు చల్లటి గాలితో కలిసి మంచు బిందువులను ఏర్పరుస్తాయట. ఆస్నోఫ్లేక్ లను మనం చాలా కాలంగా పొగగా భావిస్తాం. భూమికి కొన్ని వేల అడుగుల ఎత్తులో వాతావరణం చల్లగా ఉంటుంది. హైస్పీడ్ జెట్ లు వేడి నీటి ఆవిరిని బయటకు విడుదల చేస్తాయి. అది చల్లని గాలి ద్వారా స్తంభింప జేస్తుంది. ఈఘనీభవనం గాలిలో కాసేపు అలా నిలుస్తుంది. నిజానికి విమానం లేదా హై స్పీడ్ జెట్ల నుంచి వచ్చే పొగ కింద నుంచి కనిపించదు. ఇక ఈచారలు కూడా ఎప్పుడు పడితే అప్పుడు కనిపించవు. వాతావరణం చల్లగా లేనప్పుడు ఈతెల్లటి స్నోఫ్లేక్స్ ఏర్పడవు అంటున్నారు నిపుణులు.

## మార్చి 1వ తేదీనుంచి 6వ తేదీవరకు శ్రీమఠంలో గురుభక్తి ఉత్సవాలు.

మంత్రాలయం ఫిబ్రవరి 23 పల్లె వెలుగు (ప్రతినిధి) మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతులు శ్రీసుభదేంద్ర తీర్థుల నేత ృత్వంలో మార్చి 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు గురుభక్తి ఉత్సవాలు





వైభవంగా జరుగనున్నాయి. ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలలో పాల్గొనేందుకు రావాలని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, కేంద్రమంత్రి కుమారస్వామిలకు ఆహ్వాన పత్రికలు అందజేసినరసింహ్మామూర్తి.

# మహా శివరాత్రికు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి





## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 23 మహా శివరాత్రి సందర్భంగా నందవరం మండలం గురుజల శ్రీ రామలింగేశ్వరా స్వామి మహా క్షేత్రంలో అన్ని ఏర్పాటు పై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. తాగునీటి వసతి, విద్యుత్, ప్రత్యేక బస్సులు, పరిశుభ్రత, పోలీసులు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశించారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదని, కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వచ్చే భక్తులకు మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. గుంతలు లేకుండా రోడ్డులు, అగ్నిమపక వాహనం వాహనం ఏర్పాటు చేయాలాన్నారు. అదే విదంగా హెల్త్ క్యాంప్ పెట్టాలన్నారు. గజ ఈతగాలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం మహాశివరాత్రి సందఠరేగా శ్రీ గురుజల రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి ఆహ్వానించారు.

**గంజిళ్ల బడేసా స్వాము వారి ఉరుసు ఏర్పాట్లుపై సమీక్షా**

గోనెగండ్ల మండలం గంజిళ్ల గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ బడేసాహెబ్ స్వాములు వారి ఈనెల 5,6వ తేదీల్లో జరిగే ఉరుసు ఏర్పాట్లు పై అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, ఉరుసులో భక్తుల రద్దీ కారణంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం టీడీపి నాయకులు గంజిళ్ల బడేసాహెబ్ స్వాముల వారి ఉరుసు మహోత్సవంకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ఉపేందర్, నందవరం ఎంపీడీవో పుల్లయ్య, పంచాయతీరాజ్ మూర్తి, సందీప్, క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి, రాయచోటి రామక ృష?రెడ్డి, తదితరులు పాల్గొన్నారు


# శ్రీ సాయి డయాగ్నొస్టిక్ సెంటర్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు : ఫిబ్రవరి:23 స్థానిక హోమస్ పేట రామలింగారెడ్డి హాస్పిటల్ పక్కన శ్రీ సాయి డయాగ్నొస్టిక్ సెంటర్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గారు చిత్రంలో %ఖ.జ% కెనాల్ డిస్ట్రిబ్యూటరి చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు,మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు గారు,నాయకులు ఉప్పు మల్లిఖార్జున గారు,నాగార్జున గారు తదితరులు

## వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గం**



పల్లె వెలుగు : ఫిబ్రవరి :23 కమలాపురం కు చెందిన రాజోలి వీరనారాయణరెడ్డి గారి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు , వెలవలి పద్మనాభ రెడ్డి, ఆవుల దస్తగిరి,గారు

# అహోబిలం కు ఉచితంగా కూరగాయలు

**కాళహస్తి కి 18వ సారి కూరగాయలు**

**ఈ సారీ 30 టన్నుల కూరగాయలు విరాళం**

**ఇతర ఆలయాలకు మరో 20 టన్నుల కూరగాయలు విరాళం**

**ఇందులో యాగంటి ఒకటి**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు ):శైవక్షేత్రాల్లో జరుగుతున్న శివరాత్రి పర్వదినం సందఠరేగా నంద్యాల జిల్లా కేంద్రంలోని వెజిటబుల్ టాప్ వ్యాపారి,రామన్న కొడుకు ప్రసాద్ 50 టన్నుల కూరగాయలు విరాళంగా ఇస్తున్నారు.ఇందులో కాళహస్తి క్షేత్రముకు 30 టన్నుల కూరగాయలను అందజేశారు.యాగంటి క్షేత్రానికి,మరికొన్ని దేవాలయాలలో జరిగే ఉచిత అన్నదాన సత్రం లలో జరిగే భోజనాలకుభో 20 టన్నుల కూరగాయలు ఇవ్వాలని నిర?యం తీసుకున్నారు. ఈసారి అహోబిలం నరసింహస్వామి దేవాలయంలో 13 రోజులపాటు మఠం ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు,అన్నదాన కార్యక్రమాలకు అవసరమైన కూరగాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు మఠం పెద్దలకు ప్రసాద్ కుటుంబీకులు తెలిపారు.మొత్తం మీద 20 ఏళ్లు నుంచి అన్నదాన కార్యక్రమం ఎక్కడ జరిగినా కూరగాయలు ఉచితంగా అందజేస్తున్న ప్రసాద్ కుటుంబీకులకు భగవాన్ ఈశ్వరయ్య ఆశీస్సులు ఉండాలని జనాస్త్రం కోరుకుంటుంది.



## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ దుర్మరణం



ప్రొద్దుటూరు పల్లె వెలుగు : ఫిబ్రవరి:23 ఆర్టీపీపీ రోడ్డులోని స్మశాన వాటిక సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు మ ృతుడు అల్లగడ్డకు చెందిన గైబు (34) గా పోలీసులు గుర్తించారు లోని ప్లైయాష్ కోసం వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడినట్లు తెలుస్తోంది. రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.

# ఫిబ్రవరి నెలాఖకు మిర్చి ధరలు పెరిగే అవకాశం: రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్



పల్లె వెలుగు : ఫిబ్రవరి : 23 ఫిబ్రవరి నెలాఖకు మిర్చి ధరలు పెరిగే అవకాశం: రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనం మిర్చి రైతులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చైనా ఆర్డర్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత ప్రకటించారు. దీంతో ఈ నెలాఖకు ధరలు పెరిగే అవకాశం ఉందని సునీత రైతులకు తియ్యని కబురు చెప్పారు. ధరలు పెరగకపోతే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం అమలు చేయాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మిర్చి ఎగుమతులను పెంచడానికి క ృషి చేస్తామని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## క్రిష్ణనందిలో రైతు సంబరాలు (ఎద్దుల బల ప్రదర్శన



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు : బి కోడూరు క్రిష? నంది అనువంశిక క్షేత్ర అభివ ృద్ధికి తోడ్పాటునందించిన కే"శే"చిట్టి బొట్ల ఈశ్వర శర్మ కుమారుడు మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ చిట్టి బొట్ల భరద్వాజ శర్మ మీడియాతో మాట్లాడుతూ రాబోయే మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 27 వ తేదీ శ్రీశైలం నియోజక వర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో, కేసి కెనాల్ రాష్ట్ర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగా రెడ్డి నేత ృత్వంలో క్రిష? నంది దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాల సందఠరేగా రైతు సంబరాల కార్యక్రమం జరుగుతుంది.ఎద్దుల బల ప్రదర్శనలో భాగంగా రెండు పండ్ల మరియు ఆరు పండ్ల ఎద్దుల పోటీలను నిర్వహించడం జరుగుతుంది.రెండు పండ్ల ఎద్దుల పోటీలను 5 విభాగాలుగా విభజించి,దాదాపు 80 వేల రూపాయల బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.అలాగే ఆరు పండ్ల ఎద్దుల పోటీలలో సుమారు లక్ష పది వేల రూపాయలను 5 విభాగాలలో గెలుపొందిన వ ృషభ రాజలకు బహుమతిని ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సహకరిచినటువంటి బి కోడూరు,వెంకటరెడ్డి పేట,తిమ్మాపురం,పుట్టుపల్లె మరియు ఏ కోడూరు గ్రామ ప్రజలు,అంతే కాకుండా మహానంది,బండి ఆత్మకూరు మండలాల్లో ఉన్నటువంటి నాయకులందరూ కుడా సహకరించి,ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగడానికి ఏర్పాట్లు చేస్తున్న వారందరికీ నా క ృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను.కాబట్టి ఈ కార్యక్రమానికి భక్తా గ్రేసరులు,రైతులు మరియు పరిసర మండల ప్రజలు అందరూ బాగం పంచుకొని జయప్రదం చేయవల్సిందిగా కోరుచున్నాను.నేను ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా,కార్య క్రమ నిర్వహణలో పాలు పంచుకొని స్వామి వారి సేవకు పాత్రున్ని కావాలని ఆకాంక్షిస్తున్నాను.అలాగే ఈ శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే భక్తాగ్రేసరులు,భక్తులకు మరియు వచ్చిన వారందరికీ ఈ మూడు రోజులు శివరాత్రి ఉత్సవ పర్వదినాల్లో ఆలయ ప్రాంగణంలో దాదాపు 11 అన్నసత్రాలు నిర్వహించడం జరుగుతుంది.ఎటువంటి పరిస్థితిలో,ఎంత మంది భక్తులు వచ్చిన మూడు రోజులు బోజన కార్య క్రమాలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నటువంటి వివిధ కుల సంఘాల అన్నసత్ర నిర్వాహకులకు దానికి సహకరిస్తున్న అందరికీ కూడా మనః పూర్వక ధన్య వాదాలు తెలియపరుస్తున్నాను.కాబట్టి మీరు బోజన సౌకర్యాలకు ఇబ్బంది కల్గుతుందని మాత్రం ఎవరూ ఊహించుకోవద్దు.బోజన సౌకర్యాలు టిఫిన్లు,కాఫీలు అన్ని కూడా అన్నసత్రాల వారు అందిస్తున్నారు.కాబట్టి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేయడానికి మీరందరూ ఆహ్వానితులే వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుచున్నానని మాజీ క్రిష? నంది దేవస్థాన చైర్మన్ చిట్టి బొట్ల భరద్వాజ శర్మ తెలిపారు.

## పంటల అధిక దిగుబడి సేంద్రియ వ్యవసాయం తోనే సాధ్యం

**రైతు బడి అగ్రి షో లో ఆకట్టుకున్నవినూత్న అగ్రోటెక్ ఉత్పత్తులు**

**సాగు సులభతరం లాభదాయకమే లక్ష్యం**




సిరివెళ్ల పల్లె వెలుగు రైతు బడి అగ్రి షో లోఆకట్టుకున్న వినూత్న అగ్రోటెక్ ఉత్పత్తులు రాప్తాడు. భూమికి జీవం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి వారి సేంద్రిఏరులతోపాటు జీవన ఎరువులు ద్వారా రైతన్నల ఆర్థిక అభివ ృద్ధి చెందుతుందని వినూత్న ఆగ్రోటెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ ఎం .చిన్న కేశవ, నాగారాజు, ఏస్ ఓ.ఉదయ రెడ్డి ,హరి డి ఎండి టీం . బిల్లా రాజేష్ యాదవ్ ,ప్రవీణ్ ,వినీత్ పవన్ , దంన్ల లు పేర్కొన్నారు. ఆదివారం రైతు బడి అగ్రీ షో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ లుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినూత్న అగ్రోటెక్ ఎల్ పి వారి ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మాట్లాడుతువినూత్న అగ్రోటెక్ ఎల్ ఎల్ పి వారి సేంద్రియ జీవన ఎరువులు రైతన్నలకు ఎంతో ఉపయోగకరమని మంచి పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు దోహత పడతాయన్నారు. అనంతరం వినూత్న అగ్రో టెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు యంత్రాలను ప్రదర్శించటం పట్ల రైతు సోదరులు కొత్త వరవడితో నూతన టెక్నాలజీతో , మరియు ఆరోగ్యకరమైన పంటలు పండించేందుకు సేంద్రియ ఎరువులు ఉపయోగించుకుంటూ అధిక దిగుబడును సాధించేందుకు వీలవుతుందన్నారు. అలాగే తమ సంస్థ ఉత్పత్తులైన సేంద్రియ ,జీవన ఎరువుల వాడటం వల్ల అధిక దిగుబడును సాధ్యమై అన్నదాతల ఆర్థిక అభివ ృద్ధిని మెరుగుపరిచేందుకు దోహదపడతాయి అన్నారు. పంటల తెగుళ్ళ తట్టుకుని అధిక దిగుబడి సాధించేందుకు వీలవుతుందన్నారు. వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు అగ్రికల్చరల్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల నుండి క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డు



పల్లె వెలుగు : ఫిబ్రవరి:23 వచ్చే నెల నుంచి క్యూఆర్ కోడ్తో కూడిన కొత్త రేషన్ కార్డులు అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నెల్లూరు జిల్లా సంగంలో మాట్లాడుతూ పాత కార్డుల్లో మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఇక రైతులకు పెండింగ్లో ఉన్న రవాణా, హమాలీ ఛార్జీలను రెండు రోజుల్లో విడుదల చేస్తామని తెలిపారు.

# ఘనంగా ఉచిత వైద్య శిబిరం

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23 .పల్లె వెలుగు ): నంద్యాల 29 వార్డ్ షాదిక్ నగర్ లో మంజుల సుబ్బారాయుడు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహేల్ ఖలీల్ ,వారి బ ృందం పాల్గొనడం జరిగినది.ఈ మెడికల్ క్యాంపు నందు 150 మంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది ఈ సందఠరేగా డాక్టర్ సుహేల్ ఖలీల్ మరియు వారి బ ృందానికి క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి డి పి నాయకులు తిమ్మయ్య ,వెంకటేశ్వర్లు,శివశంకర్ యాదవ్,రవికుమార్,జయక ృష?,నాగరాజు,నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ యూనియన్ నేత ఓబులం జయప్రసాడ్ గారికి హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు

ఆళ్ళగడ్డ :- ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్ర నివాసి సీనియర్ జర్నలిస్ట్ యూనియన్ నేత ఓబులం జయ ప్రసాద్ గారికి హ ృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు అందరివాడు జర్నలిస్టు లకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అడుకొనేందుకు ముందుకు వచ్చే ఆపదారేదవుడు జర్నలిస్ట్ స్పోర్ట్స్ యినియన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జయ ప్రసాద్ గారు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలు మరియు జర్నలిస్టుల అభిమానాన్ని ఆప్యాయతను అతి తక్కువ సమయంలోనే చూరగొన్న ఏకైక జర్నలిస్ట్ గా పేరుతెచ్చుకున్న జయ ప్రసాద్ గారు ముందు ముందు మరెన్నో స్పోర్ట్స్ పోటీలు నిర్వహిస్తు విజయ పథంలో జీవన యానం కొనసాగాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు రాజయోగంతో ఆనందోత్సవాలతో తులతూగాలని ప్రజల ఆదరాభిమానాలు దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దేవున్ని మనసూర్తిగా ప్రార్థిస్తూ సీనియర్ జర్నలిస్ట్ నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ ..



# రైతు బడి అగ్రి షో ప్రోగ్రాం రాప్తాడు

## సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుదాం అధిక దిగుబడులు సాధిద్దాం రసాయనిక ఎరువులు వద్దు....సేంద్రియ ఎరువులు ముద్దు

**సిరివెళ్ల పల్లె వెలుగు** రసాయన ఎరువులు వద్దని.. సేంద్రియ ఎరువులు ముద్దని.. సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్.ఎల్. పి ప్రతినిధులు అన్నారు. ఆదివారం రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని నవభారత్ ఫర్టిలైజర్స్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బి కృష?మూర్తి ఏం ఎండి, బి టి రామానాయుడు మరియు కృష? దస్తగిరి మధుబాబు తదితరులు పాల్గొని రైతు సోదరులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడటం వలన భూసారం దెబ్బతిని వాతావరణం కలుషితమవుతుందని వారు గుర్తు చేశారు. తద్వారా పంటలకు చీడపురుగులు పెరిగిపోయి దిగుబడి తగ్గిపోతుంది అని పేర్కొన్నారు సేంద్రియ ఎరువులో వాడటం వలన భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చు అన్నారు అందువలన రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్ఎల్ పీ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బి కృష?మూర్తి మరియు బి టి రామానాయుడు అన్నారు అదేవిధంగా రైతులు పండిస్తున్న వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు బడి అగ్రి షో కార్యక్రమంలో నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరిగిందన్నారు వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవుల పైన పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకుని భూమికున్న సహజ గుణాలు మరియు ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షమిస్తుందన్నారు తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమై భారం కూడా పడుతుందన్నారు నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్.ఎల్.బి సంస్థ గత 10 సంవత్సరాలుగా సేంద్రియ జీవన ఎరువులు అందిస్తుందన్నారు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు సేంద్రియ ఎరువు విజయ గ్రోమిన్ మరియు ఖజానా ద్రవరూప సేంద్రియ ఎరువు, ఔషధ గుణాలు కలిగినటువంటి జేమ్స్ బాండ్ మరియు విభా, విశిష్ట, గ్రోత్ ప్రమోటర్స్ అయినటువంటి వింజమల్ మరియు వింజెంజి, వేరు కుళ్ళు వేరు తెగుళ్ళకు వి గోల్డ్ మరియు సుప్రీం, అదేవిధంగా సూక్ష్మ పోషకాల నివారణకు పోలియో మరియు సాయిల్ కు విజేత మరియు మోర్ 69, వజ్ర మరియు కాల్షియం మెగ్నీషియం సలార్ లోపాల నివారించే దోస్త్ సి ఎం ఎస్ మరియు దోస్త్ పొటాష్, విప్రోమ్ 5 లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్.ఎల్.పి." సంస్థ గత 10 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మరియు పరిటాల శ్రీరామ్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మరియు పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మ మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర అదే విధంగా పుట్టపర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు అనంతపురం డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఉమామహేశ్వరమ్మ మరియు అనంతపురం ఏ డి ఏ రవికుమార్ పాల్గొని రైతులకు పంటలపై మరియు గిట్టుబాటు ధరలపై మరియు కంపెనీ ఉత్పత్తుల పైన అవగాహన కల్పించడం జరిగినది.



## సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుదాం

### రైతన్నల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుదాం



**సిరివెళ్ల పల్లె వెలుగు న్యూస్** : సేంద్రియ ఎరువులతో సాగు సులభతరం , రైతన్నలకులాభదాయకమే లక్ష్యంగా షణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ ఏపీ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఇంచార్జ్ బిల్లా నవీన్ అన్నారు. ఆదివారం తిరుపతి జిల్లా చిలుకూరు మండలం ఈదుల వారి పాలెం గ్రామంలో షణ్ముఖ ఆగ్రోటిక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో సేల్స్ ఆఫీసర్ వెంకటేష్ రమేష్ , సిబిఆర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ప్రతినిధి సాయి సంతోష్,, సిబ్బంది సురేష్ మునియా వంశీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం షణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ ఏపీ మార్కెటింగ్ డెవలప్మెంట్ అధికారి బిల్లా నవీన్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వద్దని సేంద్రియ ఎరువులు ముద్దని సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. ముఖ్యంగా ఎర్ర రేగడి ఇసుక నేలల్లో వేరుశనగ పంట అధిక దిగుబడులు పొందేందుకు రైతులకు తగు సలహాలు సూచనలు వివరించారు. షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. ఈధురివారిపాలెం గ్రామం లోవ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు వేరు సేనగ ,వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో సేల్ ఆఫీసర్ వెంకటేష్, రమేష్,సీనియర్లు డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ బిల్లా నవీన్ , సాయి సంతోష్ మరియూ దాఖలు చేసిన సిబ్బంది సురేష్, మునియ, వంశీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహ గర్జనసభకు కర్నూలు బయలు దేరి వెళ్లిన మాలలు.

### అన్నదమ్మల్లా ఉన్న మాల మాదిగలను విడదీయొద్దు.



**.బేతంచెర్ల ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** బేతంచెర్ల డోన్ మండలాల నుండి ఆదివారం నాడు మాల మహానాడు నియోజకవర్గం అధ్యక్షుడు మునిస్వామి ఆధ్వర్యంలో సింహ గర్జన పిలుపై మాలలు కర్నూలుకు వెళ్లారు.ఎస్సి వర్గీకరణ పేరుతో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగలను పాలక ప్రభుత్వాలు విడదీయొద్దని నినాదాలు చేశారు. మాల మాదిగాల ఐక్యతపై చిచ్చు పెట్ట వద్దని మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు కోరారు.

## ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి

**భీమవరం: ఫిబ్రవరి 23,** జిల్లాలోని అంగన్వాడి పిల్లల నమోదుకు ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 28 వరకు ఏర్పాటుచేసిన ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రములలో నమోదు కాబడిన 0 - 6 సంవత్సరముల పిల్లలకు కొత్త ఆధార్ కార్డు నమోదు చేయుటకు ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 28 వరకు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని మొత్తం 99 ఆధార్ కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసి జిల్లాలోని ఆధార్ కార్డు లేని పిల్లలు ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రములలో షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అంగన్వాడి వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడి కేంద్రములోని పిల్లల



తల్లితండ్రులకు తెలియజేసి అవసరమైన ధృవ పత్రాలతో ప్రత్యేక ఆధార్ క్యాంపులో కొత్త ఆధార్ కార్డులకు నమోదు చేసుకోనేలా ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఆధార్ కార్డులు లేని పిల్లలందరికీ నూరు శాతం కొత్త ఆధార్ కార్డుల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ మండలాల్లో ఆచంట -2, ఆకివీడు- 4, అత్తిలి-3, భీమవరం-6, యలమంచిలి-5, గణపవరం-5, పెంటపాడు-3, ఇరగవరం-2, కాళ్ళ-4, మొగల్తూరు-4, నరసాపురం-4, పాలకొల్లు-4, పాలకోడేరు-3, పెనుగొండ-3, పెనుమంట్ర-3 పోడూరు-4, తాడేపల్లిగూడెం-6, తణుకు-2, ఉండి-4, వీరవాసరం-4 ఆధార్ కేంద్రాలను, అర్బన్ మండలాల్లో భీమవరం-5, నరసాపురం-4, పాలకొల్లు-4, తాడేపల్లిగూడెం-5, తణుకు-6 ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## 24న రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నగదు జమ..

### ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఏఓ పవన్ కుమార్..



**పల్లె వెలుగు వెలుగోడు** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా ఈనెల 24న రైతులు ఖాతాలో డబ్బులు జమ కానున్నాయని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. వెలుగోడు మండలంలో 5770 మంది రైతులకు 115 లక్షలు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 19వ విడత నిధులు ఆధార్ అనుసంధానం ద్వారా రైతుల ఖాతాలోకి జమ అవుతుందని, వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల సబ్సిడీలు పొందగలరని రైతులను ఏఓ కోరారు. రైతులు ఆధార్ 1బి తీసుకుని సంబంధిత రైతు సేవ కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## కుప్పంలో పత్రిక స్వేచ్ఛ లేదు

### కేంద్ర మాజీ మంత్రి డా. చింతా మోహన్

**కుప్పం పల్లె వెలుగు ఫిబ్రవరి 23:** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో పత్రిక స్వేఛే లేదని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్ వ్యాఖ్యానించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో విలేకరుల మీద కేసులు పెట్టడం అత్యంత దారుణమన్నారు. కుప్పంలో పత్రిక స్వేఛే లేదని, జర్నలిస్టులపై కేసులు పెట్టి ఆంక్షలు విధించడం ఏంటంటూ ప్రశ్నించారు. 24 గంటల్లో జర్నలిస్టులపై విధించిన ఆంక్షలు, కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబుకుఈ విషయం తెలుసో తెలియదో అని వ్యాఖ్యానించారు.



## ఏలూరులో 6 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు





### ఉదయం పరీక్షకు 87.90 శాతం మంది మధ్యాహ్నం పరీక్షకు 87.81 శాతం అభ్యర్థులు హాజరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** జిల్లా కేంద్రమైన ఏలూరులో ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 6 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఆదివారం ఏలూరు వట్లూరులోని సి అర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల,సిఆర్ రెడ్డి మహిళా కళాశాల,ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఉదయం సెషన్లో జరిగిన పరీక్షకు మొత్తం 4,415 మంది అభ్యర్థులకు 3,881 మంది (87.90శాతం) హాజరుకాగా.. 534 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. రెండో సెషన్స్ లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలకు మొత్తం 4,415 మంది అభ్యర్థులకు గాను 3,878 మంది (87.81 శాతం )అభ్యర్థులు హాజరుకాగా.. 537 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ వున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి కో ఆర్డినేషన్ అధికారిగా వ్యవహరించారు.





## ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవడం అలవర్చుకోవాలి

**కొత్తపల్లి: పల్లె వెలుగు** ప్రతి ఒక్కరు భగవద్గీత చదవడం అలవర్చుకోవాలని త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక-చింతలపల్లి, ఆత్మకూరు కమిటీ అధ్యక్షులు వెకంటేశ్వర్లు, మునిదాసులు అన్నారు. ఆదివారం మండలంలోని కొక్కెరంచ, జెడ్డువారిపల్లె గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంధాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత చదవడం ద్వారా ఆధ్యాత్మిక చింతన కలుగుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు శివరాత్రి పండుగ విశిష'త వివరించారు. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానంను తెలియజేయడమే అన్నారు.శివరాత్రిని మోక్షరాత్రి అని. మోక్షం పొందాలి అనేదే శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో సభ్యులు సంజీవ, పార్థసారథి, చక్రపాణి, మనోహర్, కుమార్ ఆచారి, నాగమద్దిలేటి, శేషన్న, భాస్కర్, పార్వతమ్మ, వెంకటేశ్వరమ్మ, నాగలక్ష్మి, మరియమ్మ, వరలక్ష్మి, లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.



## భూమి సమస్యలపై ఏఐకెఎంఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 23** ఈ దేశంలో ,రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న భూమి హీనత, భూసమస్యలను చర్చించేందుకు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28 విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న పిలుపునిచ్చారు. ఆదివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయం నందు ఏఐకేఎంఎస్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పాలకులు విధ్వంసకర విధానాలు అవలంబిస్తున్నారని ,దానివల్ల సాగుభూములు తరిగిపోతున్నాయని అన్నారు.2025 -26 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 2.51 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. రైతాంగానికి ,వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు .జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను నామమాత్రంగా కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దాసోహం అవుతుందని, వారి సేవలో మునిగి సుమారు ఐదు లక్షల ఎకరాల భూములను కట్టబెట్టడానికి రంగం సిద్ధం చేస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఇచ్చే రూపాయిలు 20,000 ఖరీఫ్ సీజన్ ముగిసినా,రబి సీజన్లో పంటలు వేయటం పూర్తయిన నేటికి నిధులు విడుదల చేయలేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భూమి,భూక్తి ,విముక్తి కోసం పోరాటాలని తీవ్రతరం చేయాలని అన్నారు.

ఈనెల ఫిబ్రవరి 28న రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో విజయవాడలో ఎంబీబీకే భవనంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు కూలీలు, మహిళలు హాజరవుతున్నారని తెలిపారు. ఈ రాష్ట్ర సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కె.నాగరాజు, నాగేంద్ర,పెద్దారెడ్డి,జయరాజ్,ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.వై.ఎల్ నాయకులు మునెప్ప, ప్రభుదాస్ మరియు పాల్గొన్నారు.

# పశు బీమాతో పాడిరైతులకు ధీమా!

### -ప్రీమియంతో ప్రభుత్వ రాయితీతో ఇన్సూరెన్స్ సదుపాయం

### - పాడి రైతులు జీవాల పెంపకదారులకు మహదావకాశం

**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** వ్యవసాయం తర్వాత రైతులు ఎక్కువగా ఆధారపడి జీవించేది పాడి పరిశ్రమ మీదే.వ్యవసాయానికి పాడి పరిశ్రమకు అనుబంధమైనప్పటికీ భూములు లేని వారు సైతం ఒక పాడి పశువుల పెంపకం ద్వారా జీవనోపాధి పరిస్థితులున్నాయి. అయితే పాడిపశువుల కొనాలంటే ఒక్కొక్కటి 50 వేలు నుంచి 80 వేలు వరకు ఖర్చు అవుతుంది. అంతటి విలువైన పాడి పశువులు అనారోగ్యము ప్రమాదాలు ఇతరత్రా కారణాలతో పాడి పశువులు గాని జీవాలు గానీ మరణిస్తే రైతు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో పాడి రైతులకు భరోసాగా ఉంటూ, వారికి ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకు పశువుల బీమా పథకం అందుబాటులో ఉంది.

పశువులు జీవాలకు భీమా చెల్లిస్తే ఏదైనా కారణంతో అవి మరణిస్తే, పాడి రైతులు పెంపకం దారులు ధీమాగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం పశువుల బీమా అమలు చేస్తోంది. ఈ మేరకు దీనిపై ప్రజల్లో అవగాహనకు, వారిని భాగస్వాములను చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని పశు వర్ధక శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పశువుల బీమా చేసేందుకు లబ్ధిదారులు వాటగా తెల్లరేషన్ కార్డు ఉన్నవారు బీమా ప్రీమియంలో 20 శాతాన్ని చెల్లిస్తే మిగతా 80 శాతాన్ని ప్రభుత్వం భరిస్తుంది . తెల్లరేషన్ కార్డు లేని వారు. పశువులకు మూడేళ్లు పాటు జీవాలకు ఒకటి లేదా రెండు లేదా మూడు ఏళ్లకు బీమా పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తరంలో పేర్కొంది. రెండేళ్ల నుంచి పదేళ్ల వయస్సు కలిగి ఒక్కసారైనా ఈనీన ఆవులకు మూడేళ్ల నుంచి 12 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఒక్కసారైనా ఈనిన గేదెలకు బీమా పథకం గుర్తిస్తుంది. ఒక కుటుంబానికి గరిష్టముగా ఐదు పశువులకు బీమా వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దేశవాళి, సంకరజాతి ఆడా మరియు మగ పశువులకు రూ 30 వేల వరకు, నాటు జాతికి చెందిన ఆడ, మగ పశువులకు 15 వేలు వరకు, ఆవులు గేదెలులో గరిష్టముగా రూ1.20 లక్షల వరకు గొర్రెలు మేకలకు గరిష్టముగా రూ 15 వేలు వరకు బీమా చేయించుకునే సదుపాయం ఈ పశు బీమా పథకంలో ప్రభుత్వం కల్పించింది.

**:- బీమా ప్రీమియం వివరాలివి:** పశు బీమా పథకం కింద రైతులు చెల్లించవలసిన ప్రీమియం వివరాలను పశు సంవర్తక శాఖ అధికారులు సూచించారు. ఎస్సీ ఎస్టీ దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు పశువులకు చెవి పోగు వేయించి బీమాలో నమోదు చేయించుకొనవలెను . పశువుల బీమా రూ 15 వేలు ప్రీమియం 960 ప్రభుత్వ సబ్సిడీ రూ 768 రైతు వాటా 199 చెల్లించాలి. రూ 30 వేలుకు ప్రీమియం 1920 ప్రభుత్వ సబ్సిడీ 1536 రైతు వాటా 398 చెల్లించాలి రూ 35 వేలు ప్రీమియం రూ 2240, ప్రభుత్వ సబ్సిడీ రూ 1536 రైతు వాటా 729 రూ 40 వేలు వరకు ప్రీమియం రూ 2560, ప్రభుత్వ సబ్సిడీ రూ 1536 రైతు వాటా రూ 1060 రూ45 వేలు విలువైన పశువులకు రూ ప్రీమియం 2880,



ప్రభుత్వ సబ్సిడీ రూ 1536 రైతు వాటా 1392 చెల్లించాలి. రూ 50 వేలు ప్రీమియం రూ 3200 ప్రభుత్వ సబ్సిడీ రూ 1536 రైతు వాటా 1723 ఒకసారి భీమా చేసినచో మూడు సంవత్సరాల వరకు వర్తించును. మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో మరియు పశువైద్యాధికారి సంప్రదించండి.

**రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలి** పశు బీమా సదుపాయం పొందేందుకు రైతుల సమీపంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి పేరు పశువుల వివరాలను నమోదు చేసుకోవాలి. రైతు వాడగా ప్రీమియం చెల్లింపును ఆన్లైన్లో చెల్లించాలి. జూపాడు బంగ్లా మండలంలోని పాడి రైతులు పశు బీమా వినియోగించుకోవాలి. ప్రమాదవశాత్తు మరణిస్తే భీమతో రైతులు దీమగా ఉండవచ్చు.

## ఎమ్ ఎ ఫ్యాషన్ షోరూం ప్రారంభోత్సవం



**పల్లె వెలుగు ఫిబ్రవరి 23** డోన్ పట్టణంలో కంబాలపాడు సర్కిల్, జెమిని కలర్ ల్యాబ్ దగ్గర నంద్యాల జిల్లా టిడిపి టి ఎన్ టి యూ సి అధ్యక్షులు అజీజ్ అహమ్మద్ ఆహ్వానం మేరకు వారి నూతన ఎమ్ ఎ ఫాషన్ , రెడీమేడ్ గార్మెంట్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభోత్సవం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



# రాష్ట్ర గవర్నర్ శ్రీశైల పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం చేయండి







### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 23పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24, 25 వ తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సున్నిపెంట హెలిపాడ్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24, 25 వ తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిద్ధం చేసిన సున్నిపెంట హెలిప్యాడ్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ చుట్టూ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని ఆర్ అండ్ బి, అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ వెంట మంచి కండిషన్ గల వాహనాలను ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధికారులను ఆదేశించారు. భ్రమరాంబా అతిథిగృహంలో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర గవర్నరుకు వసతి, అల్పాహారం, తేనీరు, భోజనం తదితర ఏర్పాట్లను చేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారికి సూచించారు. కాన్వాయ్ వెంట, దేవస్థాన పరిధిలో అగ్నిమాపక వాహనాలు, సిబ్బందితో సహ సిద్ధంగా ఉంచుకోవాలని అగ్నిమాపక సిబ్బందిని ఆదేశించారు. హెలిప్యాడ్ సమీపంలో మెడికల్ క్యాంప్, అంబులెన్స్, కార్డియాలజిస్ట్ తో పాటు నైపుణ్యం గల డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలని డిఎం అండ్ హెచ్.ఓ, డిసిహెచ్ ఎస్, నంద్యాల సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర గవర్నరు పర్యటించే ప్రదేశాలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపిఎస్‌పిడిసిఎల్ వారిని కలెక్టర్ ఆదేశించారు. ఆహారపదార్థాలలో కలుషితం లేకుండా పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దేవస్థానములో సంప్రదాయాను అనుసరించి రాష్ట్ర గవర్నరకు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామి వార్ల దర్శనాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారివారిని కలెక్టర్ ఆదేశించారు.

### నంద్యాలలో అత్యంత ప్రేక్షకాదరణ పొంది విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న రామం- రాఘవం




**నంద్యాల ప్రతినిధి :-ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలో ఈ శుక్రవారం నాడు రిలీజ్ అయిన రామం రాఘవం సినిమా నంద్యాల మినీ ప్రతాప్ లో విజయవంతంగా ప్రదర్శింపబడుతుంది. బంధాలు కరువైతున్న ఈ యాంత్రిక జీవితంలో తండ్రి కొడుకులు మధ్యన సాగే ఓ హాలాహలం లాంటి కథాంశమే ఈ రామం రాఘవం సినిమా సారాంశం. పుట్టుకతో తండ్రి లేని వారు కూడా ఈ సినిమా చూసినంత సేపు తనతోనే తండ్రి ఉన్నట్టుగా భావిస్తారు. చిన్న బడ్జెట్ సినిమాలు సాధించే విజయ పరంపరలో ఈ రామ%శీ% రాగవం సినిమా ముందంజగా దూసుకు వెళుతుంది.తమిళ దర్శకుడు నటుడు అయినటువంటి సముద్రగని తండ్రిగా హాస్యనటుడు ధనరాజ్ కొడుకుగా చేసిన వీరి అభినయం ప్రతి ప్రేక్షకుడి హృదయాన్ని తొలచివేస్తుందని చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. మంచి విలువలు ఉన్న సినిమాలు ప్రోత్సహించడం మనందరి బాధ్యత.

# సంకల్ప స్కీం కింద కుట్టు మిషన్ల పంపిణీ







### -ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**శ్రీశైలం/ ఆత్మకూరు . ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** ):గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో వాటన్నింటినీ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం యూత్ ట్రైనింగ్ సెంటర్ సున్నిపెంటలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, శ్రీశైలం ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఐటీడీఏ పరిధిలోని మూడు జిల్లాల (ప్రకాశం, నంద్యాల, పల్నాడు) చెంచు గిరిజనులకు సంకల్ప్ స్కీం కింద పంపిణీ చేసే పరికరాల కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి విషు? చరణ్, ఐటీడీఏ పీవో శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన తండాలలోని చెంచు గిరిజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు సంకల్ప్ స్కీం కింద కుట్టుమిషన్ శిక్షణ పూర్తి అయిన 30 మంది మహిళలకు కుట్టు మిషన్ కిట్లను అందిస్తున్నామన్నారు. అలాగే పౌష్టిక ఆహార లోపం ఉన్న గిరిజనులకు ఫుడ్ బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మహానంది చెంచుగూడెంలోని 17 మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ వ్యవసాయ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెంచు గిరిజనులు బియ్యం ఇతర ఆహార పదార్థాలు నిల్వ చేసుకునేందుకు డబ్బాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి పథంలో నడిచేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్క చెంచు గిరిజన కుటుంబం వినియోగించుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ మాట్లాడుతూ ప్రతి చెంచుగూడెంలోని విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయకుండా కొనసాగించేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను చదివిస్తే వృద్ధిలోకి వస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని చెంచు గిరిజనులకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐ.టి.డి.ఓ పిఓను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ చెంచు గిరిజనులకు కుట్టు మిషన్లు, వ్యవసాయ భూముల పట్టాలు, బియ్యము తదితర పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్ కుమార్, పీహెచ్ఓ ధనుంజయ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, చెంచు గిరిజన కో-ఆపరేటివ్ డైరెక్టర్ అంజయ్య, మూడు జిల్లాలచెంచు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## సీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట

### - గరేగుడిలో సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట

### - వేద మంత్రోఛరేణలతో ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టలు

### - ప్రత్యేక పూజల ఆచరించిన భక్తులు







**కొత్తపల్లి:పల్లె వెలుగు** మండల కేంద్రంలో ఆదివారం సీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట తో పాటు గరాలేయంలో సీతా రామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ పురోహితుడు యాదవేణి లక్ష్మీ నరసయ్య శర్మ వేద మంత్రోశ్చరణల నడుమ వైభవోపేతంగా నిర్వహించారు. ప్రాతః కాలమందు వేద పారాయణం ఉదయం మూలా నక్షత్రయుక్త మేషలగ్న శుభపుష్కరాంశమునందు యంత్ర ప్రతిష‘, మూల విగ్రహ ప్రతిష‘, ధ్వజ శిఖర-కలశ ప్రతిష్టలు, ప్రాణ ప్రతిషా‘, బింబకళాన్యాసం, కక్షణ్యాల, బలి ప్రదానములు- పూరా?హుతి కలశ ఉద్వాసన కుంభాభిషేకం, సమయాణుసారేణ, సీతారామ శాంతి కళ్యాణం ఆశీర్వాదం, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అంతకు మునుపు ధ్వజస్తంభానికి పురోహితులు మంత్రోఛరేణలతో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ధ్వజస్తంభం ప్రతిష్టకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొనడంతో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం దేవాలయంలో ధూప దీప నైవేద్యాలు భక్తులు సమర్పించుకున్నారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమ అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటిలో ఆడపడుచులు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించుకొని కుటుంబ సమేతంగా ధ్వజస్తంభానికి మొక్కులు చెల్లించుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు సీతారామ లక్ష్మణులకు విశేష పూజా కార్యక్రమాలు చేసుకున్నారు.

# భక్తుల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**శ్రీశైలం ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు** సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందరరేగా భక్తులకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. ఆదివారం శ్రీశైలంలోని హఠకేశ్వరం, కైలాస ద్వారం, కమాండ్ కంట్రోల్ రూమ్, పారిశుద్ధ్యం, 30 పడకల ఆసుపత్రి, మెడికల్ వైద్య శిబిరాలు, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ హఠకేశ్వరం, కైలాస ద్వారం సమీపాలలో పాదయాత్ర ద్వారా వస్తున్న భక్తులను పరామర్శిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడక దారిలో మెడికల్ క్యాంపులు ఎలా నడుస్తున్నాయి, ఉచితంగా భోజనాలు అందిస్తున్నారా, త్రాగునీటి సదుపాయం ఎలా ఉన్నాయనే విషయాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. నడక దారిలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొన్నారా, పారిశుద్ధ్యం ఎలా ఉంది, కల్పించిన సౌకర్యాలపై ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం శ్రీశైల దేవస్థాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలిస్తూ కంట్రోల్ రూమ్ ఎలా పనిచేస్తుంది, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఎలా కోఆర్డినేట్ చేసుకొని సమస్యను పరిష్కరిస్తున్నారు తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి 30 పడకల ఆసుపత్రిని పరిశీలించి నడుచుకుంటూ వచ్చి హాస్పిటల్లో చేరిన పేషంట్లను పరామర్శిస్తూ ఆరోగ్యం ఎలా ఉందని అడుగుతూ ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. 11 జోన్లుగా విభజించిన శ్రీశైల క్షేత్రం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఇరుముడులతో అహోబిలం కొండకి బయలుదేరిన నరసింహస్వామి దీక్ష స్వీకరించిన భక్తులు

## చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇరుముళ్లతో పాదయాత్రగా వెళ్తున్న భక్తులు




**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 23 పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా అహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దీక్షను సంక్రాంతి పండుగ రోజు స్వీకరిస్తారు. సంక్రాంతి పండుగ నుండి 41 రోజుల పాటు నియమ నిష‘లతో స్వామి వారి దీక్షను సేకరించిన భక్తులు పూజా కార్యక్రమాలు, భజనలు చేస్తారు. నేటితో 41 రోజుల అనం తరం పాదయాత్రగా బయలుదేరి అహోబిలం చేరుకుంటారు. స్వామి వారి పారువేట గా వెళ్ళే గ్రామాలలో ప్రజలు అత్యధిక సంఖ్యల%శ్రీ% స్వామి వారి ఈ నారసింహ దీక్షను స్వీకరిస్తారు.

# ఎపిపిఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన



## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

**కర్నూలు పల్లె వెలుగు** జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్ష నిర్వహించే పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదివారం సందర్శించి, పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి , పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ కర్నూలు పట్టణంలోని కర్నూలు సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ కళాశాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... పరీక్ష కేంద్రాలలో క్లస్టర్ల వారీగా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మాల్ ప్రాక్టీస్ వంటి సంఘటనలు జరగకుండా పకడ్బంది భద్రత చర్యలు చేపట్టామ న్నారు.అభ్యర్థులు సెల్‌ఫోన్లు,



ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలుచేపట్టామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష పూర్తయ్యేవరకూ అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించామన్నారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు గ్రూప్ 2 పరీక్షలు ఉన్నాయన్నారు. జిల్లా ఎస్పీ వెంట

# వేలాది మంది అనుచరులతో కాలినడకన శ్రీశైలం బయలుదేరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## మూడు గంటల ఆలస్యంగా సాగుతున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాదయాత్ర

## రాత్రికి భీమునికొలనులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బస




**ఆత్మకూరు . ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు** :ఓం నమఃశివాయ, హార హార మహాదేవ శంభో శంకర, మమ్ము చేదుకో మల్లన్న అంటూ నల్లమల అరణ్యంలో ఓంకార నినాదాలతో మారు మ్రోగుతూ వేలాది మంది అనుచరులు, భక్తులు ఆధ్యాత్మిక ఆనందో త్సవాల మధ్య నంద్యాల పార్లమెంట్ సభ్యురా లు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రహ్మోత్సవాలలో శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు నల్లమల అభయా రణ్యంలో సుమారు 50 కిలోమీటర్ల దూరం కాలినడక పాదయాత్ర చేపట్టారు. ఆదివారం ఉదయం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ మల్లేశ్వరస్వామీ ఆలయంలో విశేష పూజలు నిర్వహించి పాదయాత్ర మొదలుపెట్టారు. వెంకటాపురం గ్రామ పెద్దలు, శివాలయం అర్చకులు ఎంపీ శబరికి ఆలయ మర్యాదలతో పూర?కుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గోసాయికట్ట శ్రీ వీరాంజనేయస్వామికి విశేష పూజలు చేసి, ముర్తుజావలి దర్గాలో దువా సమర్పించి పాదయాత్రగా నాగలూటి చెంచు గూడెం పాఠశాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి సమస్యలు అడిగితెలుసుకున్నారు. అక్కడి నుంచి నాగలూటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి పెద్ద దేవలాపురం భక్త బ ృందం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొని రెడ్డి రాజులు నిర్మించిన తాపలు ( రాతి మెట్ల మార్గం) ద్వారా శ్రీశైలంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కాలినడకన సాయంత్రం 4 గంటలకు పెచ్చేరువు చెంచు గూడెం కు ఎంపీ శబరి పాదయాత్ర సాగింది. వేలాది మంది భక్తులు, కరా?టక, మహారాష్ట్ర భక్తులు, మన తెలుగు భక్తులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో ఫోటోలు, సెలీలేకు అడవిలో పోటీ పడడం, ప్రభుత్వం కాలినడకన శ్రీశైలం వచ్చే భక్తులకు చేసిన ఏర్పాట్లు పరిశీలిస్తూ, చెంచు మహిళలు, గూడెం పెద్దలతో వారి సమస్య లు తెలుసుకుంటూ ఎంపీడాక్టర్ బైరెడ్డి శబరి కాలినడక ప్రయాణం ఆలస్యంగా సాగుతోంది. దీంతో ఆదివారం రాత్రి నల్లమల అరణ్యం భీమునికొలనులోనే ఎంపీ తో పాటు నడచి వచ్చిన వందలాది మంది భక్తులు సేద తీరనున్నారు. సోమవారం ఉదయం శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను ధూళిదర్శనం చేసుకొనున్నారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు





**-ట్రాఫిక్ పై ప్రత్యేక నిఘా కొరకు డ్రోన్ కెమెరాల వినియోగం**

**-ట్రాఫిక్ నియంత్రణకు 20 బ్లూ కోట్స్ వాహనాలు 08 రక్షక్ వాహనాల ఎర్పాటు**

**-అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు**

**శ్రీశైలం . ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంధరరేగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శన నిమిత్తం శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పోలీస్ వారు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది.శ్రీశైలం శిఖరం వద్ద నుండి వద్ద నుండి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం,రామయ్య టర్నింగ్ టోల్గేట్ మరియు శ్రీశైలం లోని పరిసర ప్రాంతాలలో మరియు శ్రీశైలం ముఖద్వారం నుండి సుండిపెంట,లింగాల గట్టు, తెలంగాణ బోర్డర్ వరకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సుమారు 800 మందిని ట్రాఫిక్ నియంత్రణ కొరకు నియమించడం జరిగింది.శ్రీశైలం శిఖరం దగ్గర నుండి శ్రీశైల పరిసర ప్రాంతాలు మరియు తెలంగాణ బోర్డర్ వరకు ట్రాఫిక్ నియంత్రణ కొరకు 08 రక్షక్ వాహనాలు సుమారు 20 బ్లూ కోట్స్ వాహనాలను అనగా సుమారు 40 మంది పోలీస్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహణ కొరకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా నియమించడం జరిగింది.ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 8 డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యమైన కూడళ్ల యందు పికెట్స్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.శ్రీశైలంనకు వచ్చు భక్తులకు పోలీసు వారి సూచనలులి దోర్నాల నుండి శ్రీశైలం వరకు ఘాట్ రోడ్డు ఉన్న కారణంగా మీరు వాహనాలలో వచ్చినప్పుడు నైపుణ్యం గల డ్రైవర్లను మీ వెంట తీసుకుని రావాలి. భారీ గూడ్స్ వాహనాలు శ్రీశైలం నకు అనుమతించబడవు.ముఖ్యంగా సాక్షి గణపతి రామయ్య టర్నింగ్ ల వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపరాదు.ఔటర్ రింగ్ రోడ్డు యజ్ఞశాల తదితర ప్రాంతాలలో ఆంధ్ర ,తెలంగాణ, కరా?టక మరియు ఇతర బస్సులు పార్కింగ్ కొరకు విశాలమైన ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఔటర్ రింగ్ రోడ్డు కొత్త పార్కింగ్ స్థలం నందు కార్లు తేలికపాటి వాహనాలు నిలుపుకొనుటకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగింది.వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటుచేసిన స్థలంలో మాత్రమే మీ వాహనాలను నిలుపుకోవాలి. రోడ్డుకు ఇరువైపులా ఎట్టి పరిస్థితులలో వాహనాలు నిలుపరాదు.ఎవరైనా రోడ్డుపై వాహనాలు నిలిపిన యెడల డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచి వాటిని పోలీస్ టోయింగ్ వాహనం ద్వారా ఇతర ప్రాంతాలకు తొలగించడం జరుగుతుంది.

# సంగమేశ్వరంలో శివరాత్రి ఏర్పాట్లు



**కొత్తపల్లి:పల్లె వెలుగు** పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరంలోని ఎగువ పుష్కర ఘాట్ వద్ద ఉమామహేశ్వరాలయం వద్ద శివరాత్రి ఏర్పాట్లు ఆలయ ఈఓ రామలింగారెడ్డి, పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉమామహేశ్వరాలయం ముందు భాగంలో చలువ పందిళ్ల ఏర్పాటు పనులు మొదలు పెట్టారు. క్యూలైన్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. శివరాత్రి పర్వదినానికి రెండురోజుల సమయం మాత్రమే ఉంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం 885 అడుగుల నుంచి 849 అడుగులకు చేరుకుంది. మరో 11 అడుగుల మేర నీటిమట్టం తగ్గితే ప్రాచీన సంగమేశ్వరాలయం పూర్తిగా క ృషా?జలాలనుంచి బయట పడి భక్తులకు అందుబాటులోకి వస్తుంది.



# ప్రశాంతంగా 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్-2పరీక్షలు





**పేపర్ -1 పరీక్షకు 86.99 శాతం మంది అభ్యర్థులు హాజరు.**

**పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం మంది అభ్యర్థులు హాజరు.**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.**



**కర్నూలు నంది పల్లె వెలుగు** ..జిల్లాలోని 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్- %××% పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.ఆదివారం ఉదయం కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డు సెయింట్ జోసెఫ్ కాలేజీ లో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- %××% పరీక్షల తీరును జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పరిశీలించారు,స్థానిక ఏ క్యాంప్ మాంటే సోరి స్కూల్ మరియు ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల లలో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- %××% పరీక్షల తీరును జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10.00 గంటల నుంచి 12:30 గంటల వరకు,గ్రూప్- %××% పరీక్షలు, పేపర్ -2 మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5 .30 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-%××% పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఉదయం జరిగిన గ్రూప్- %××% పరీక్షలు పేపర్ -1 పరీక్షకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 8693 మంది అభ్యర్థులు హాజరైనారు అని అన్నారు.మధ్యాహ్నం 3.00 నుండి 5 .30 వరకు పేపర్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేపర్ -2 పరీక్షలకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 8678 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అన్నారు.పేపర్ -1 పరీక్షకు 86.99 శాతం అభ్యర్థులు, పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం అభ్యర్థులు హాజరైనారని తెలిపారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా, ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని కలెక్టర్ తెలిపారు.

# నల్లమల అడవిలో శ్రీశైలం కాలినడక భక్తులకు ప్రభుత్వం, దాతల సేవలు భేష్





## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

శ్రీశైలం . ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు భూకైలాసంగా విరాజిల్లుతూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దర్శించుకునేందుకు వందల కిలోమీటర్లు దూరం కాలినడకన నల్లమల అరణ్యం గుండా భక్తులు వస్తున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నల్లమల అరణ్యంలోని పెచ్చేరువు చెంచుగూడెంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కాలినడక భక్తులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాలినడకన నల్లమల అరణ్యం గుండా శ్రీశైలం పుణ్య క్షేత్రం వచ్చే భక్తులకు ప్రభుత్వం, దాతలు అందిస్తున్న అన్ని సేవలు మెరుగ్గా ఉన్నాయని, అడవిలో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా నంద్యాల జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆహారం, వైద్యం, తాగునీరు, అందుబాటులో అంబులెన్సు సదుపాయం అందిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అన్నిశాఖ అధికారులు సమన్వయం ముందుకు సాగుతున్నారని ఎంపీ శబరి వివరించారు. పెచ్చేరువులో దాతల అన్నదానం కేంద్రాలు, ప్రభుత్వ మెడికల్ క్యాంపులు, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ, శ్రీశైల శివ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి, స్వయాన డాక్టర్ అయినా ఎంపీ శబరి ఉచిత మెడికల్ క్యాంపులో కాలినడకన పెచ్చేరువు చేరుకున్న భక్తులకు వైద్య సేవలు అందించారు. దాతలు ఏర్పాటు చేసిన అన్నదానం కేంద్రంలోనే ఎంపీ శబరి భోజనం చేసి భక్తులు అందుతున్న నాణ్యమైన ఆహారాన్ని పరిశీలించారు.

# పేచెరువులో రెడ్ క్రాస్ వైద్య శిబిరం





## -నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు ):శ్రీశైలము కాలినడకన వెళ్లే పాదయాత్రికుల కోసం పెచ్చరువు ప్రాంతంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి కాసేపు పాదయాత్రలకు వైద్య సేవలు అందించారు .శ్రీశైల శివ సేవా సమితి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి మరియు ఆయన బృందం , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ జిల్లా, నంద్యాల జిల్లా బ్రాంచ్ లు సంయుక్త ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వైద్య శిబిరానికి సహకరించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల కర్నూల్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాసులు కర్నూల్ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి నంద్యాల ట్రెజరర్ నాగేశ్వరరావు బండి ఆత్మకూరు మండల రెడ్ క్రాస్ కన్వీనర్ శ్రీనివాసులు శ్రీశైల శివసేవ సమితి చైర్మన్ వెంకటరెడ్డి,ప్రసాద్ వారి కమిటీ సభ్యులు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.దస్తగిరి నా మాట్లాడుతూ శ్రీశైల క్షేత్ర పరిధిలో నాలుగు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆత్మకూరు క ృషా?పురం దగ్గర, పెచెరువులో, కైలాస ద్వారము, నంది మండపము తదితర ప్రాంతాలలో భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు పాదయాత్ర కోసం రెడ్ క్రాస్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను స్వయంగా అభినందించడమే కాకుండా కాసేపు పాదయాత్రలకు వారికి అవసరమయ్యే మందులను అడిగి స్వయంగా పంపిణీ చేశారు.

# అన్నదాత సుఖీభవ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

## సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు.



నందికొట్కూర్ ఫిబ్రవరి 23 పల్లె వెలుగు పీఎం కిసాన్ నిధులతో పాటుగా అన్నదాత సుఖీభవ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు ఖాతాల్లో జమ చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.సందర్భంగా జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులను మూడు విడతలుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని కేంద్రం విడుదల చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వాటాను అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్యాబినెట్లో తీర్మానించిన విషయాన్ని మరవకూడదన్నారు.అందువల్ల తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ వాటాను కలిపి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు లేక అతివ ృష్టి అనావ ృష్టి వల్ల పంటలు నష్టపోయారని అనేకమంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పంట నష్టపరిహారం విడుదల చేయలేదని మీనుము రైతులను పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కిసాన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రతి ఒక్క రైతులను కౌలు రైతులను వ్యవసాయ అధికారులు కిసాన్ రిజిస్టర్ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేటువంటి పథకాలు అమలు కావాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి ప్రభుత్వాలు చెప్పడంతో కేవలము రిజిస్టర్ అయిన రైతుల భూములను మాత్రమే కిసాన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అసైన్మెంట్ భూములు అనుభవం ఉన్న రైతులను కౌలు రైతులను పరిగణంలోకి తీసుకొని ప్రతి ఒక్క రైతును రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వేల్పుల ఏసన్న ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ బి బి బి లక్ష్మీదేవి ముత్తు జాబి తదితరులు పాల్గొన్నారు

# వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ తీర్మానంపై ఈ బడ్జెట్ సమావేశాల్లో ఏదో ఒక నిర్ణయాన్ని తీసుకోండి ముఖ్యమంత్రి


## -ఎంవీఆర్పీఎస్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23 .పల్లె వెలుగు :వాల్మీకుల ఎస్టీ పునరుద్దరణపై గతంలో 2017 డిసెంబర్లో అసెంబ్లీలో తీర్మానంచేసినా కేంద్రం నుండి వెనక్కు వచ్చిందని కానీ అప్పటి నుండి గత ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు కాబట్టి,ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు దాటినా వాల్మీకుల సమస్యపైన పట్టించుకోలేదు కాబట్టి ఈ రాష్ట్రం లో ఎన్నికైన ఎమ్మెల్యే లందరికి ఈ బడ్జెట్ సమావేశాల్లో చర్చించి వాల్మీకులకు న్యాయం చెయ్యాలని గౌరవ ముఖ్యమంత్రి ద్వారా కేంద్రంతో మాట్లాడి వాల్మీకుల అంశాన్ని కేంద్రంలో అడ్డుకుంటున్న ఎస్సీ, ఎస్టీ కమీషన్ల ను ఒప్పించి పార్లమెంటులో ఆనాటి అసెంబ్లీ తీర్మానం ప్రవేశ పెట్టి0చి చట్టబద్దత కల్పిస్తే ఈ రాష్ట్రంలో ఉన్న మెజార్టీ వాల్మీకులు మీ వెంట నడుస్తారని 70 ఏళ్ల వాల్మీకుల సుదీర్ఘ పోరాటానికి ముఖ్య మంత్రిగారు ముగింపు పలుకుతారని ఆశిస్తున్నామని ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న అభిప్రాయపడ్డారు.ఆదివారం నంద్యాల ఎంవీఆర్పీఎస్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తతో మాట్లాడుతూ కేంద్రంతో సఖ్యత ఉన్న ద ృష్ట్యా ముఖ్యమంత్రి వాల్మీకుల ఎస్టీ పునరుద్దరణపై ఇప్పుడు ప్రదానితో మాట్లాడితే న్యాయం జరుగుతుంది కాబట్టి అందరి ఎమ్మెల్యే లకు వాల్మీకుల స్థితి గతులను తెలపడం జరిగిందని కాబట్టి ఎమ్మెల్యే లందరు ఈ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి తో చర్చించి వాల్మీకులకు న్యాయం చేస్తారనే ఆశతో ఉన్నామని పులికొండన్న కార్యకర్తలకు తెలిపారు.ఈ సమావేశంలో ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. జి .నాగేశ్వరరావు,ఎంవీఆర్పీఎస్ జిల్లా యూత్ జిల్లా నాయకులు శివనాగేంద్ర,మండల గౌరవాద్యక్షులు ఓబులేసు,మండల ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య,పట్టణ సహాయ కార్యదర్శి శేఖర్,పట్టణ నాయకులు మధు,నగేష్,ఉద్యోగ సంఘ నేత రవి,యూత్ నాయకులు అజయ్,నాగేంద్ర,మహేష్,కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల పట్టణ మండల బీజేపి కార్యవర్గ సభ్యుల ఎన్నిక.

బేతంచెర్ల ఫిబ్రవరి 23( పల్లె వెలుగు ) ఆదివారం సాయంత్రం స్థానిక బీజేపీ కార్యాలయం లో డోన్ నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకట రమణ ఆధ్వర్యం లో బేతంచెర్ల అర్బన్ అధ్యక్షులు గుండా అశ్వర్థ నారాయణ అధ్యక్షతన 6 గురు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు,6 గురు కార్యదర్శులు, ఒకరు కోశాధికారి, 20 మంది సభ్యుల కమిటీ పూర్తి చేశారు.అలాగే అదేవిధంగా డోన్ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకట రమణ ఆధ్వర్యంలో బేతంచేర్ల మండల అధ్యక్షుడు దాదాగాళ్ళ ఆంజనేయులు అధ్యక్షతన 5 మంది ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, 6 గురు కార్యదర్శులు, ఒకరు కోశాధికారి, 11 మంది సభ్యుల కమిటీ పూర్తి చేశారు.అలాగే డోన్ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకట రమణ ఆధ్వర్యంలోనే బేతంచెర్ల మండల అధ్యక్షులు దాదాగాల్ల ఆంజనేయులు అధ్యక్షతన 5 మంది ఉపాధ్యక్షులను, ఇద్దరిని ప్రధాన కార్యదర్శులుగా 6 గురిని కార్యదర్శులుగా 11 మందిని కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.





# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్- 2 మెయిన్స్ పరీక్షలు

### జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

### ఉదయం పరీక్షకు 87.74% అభ్యర్థులు హాజరవ్వగా.. మధ్యాహ్నం పరీక్షకు 87.48% హాజరు

కడప చీప్ బ్యూరో, ఫిబ్రవరి 23 :పల్లె వెలుగుజిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాల్లో జరిగిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2 ఉద్యోగాల నియామకం కోసం ఆదివారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించిన మెయిన్స్ పరీక్షకు సంబందించి.. జిల్లాలోని 13 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 5,825 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా.. ఉదయం సెషన్ లో 5,111 మంది అభ్యర్థులతో హాజరు శాతం 87.74% గా నమోదైంది. అలాగే మధ్యాహ్నం సెషన్ లో 5,825 మందికి గాను 5,096 మంది పరీక్షకు హాజరై.. అభ్యర్థుల హాజరు శాతం 87.48% గా నమోదైందన్నారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పర్యవేక్షించాయన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

### -శ్రీశైలం నుండి పిజిఆర్ఎస్ లో పాల్గొననున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



శ్రీశైలం . ఫిబ్రవరి 23 .పల్లె వెలుగ :ఈ నెల 24వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, అలాగే శ్రీశైలంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన ఉన్న నేపథ్యంలో శ్రీశైల కార్య స్థానం నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. శివరాత్రి మహోత్సవాల విధుల నిర్వహణ అధికారులు తప్ప మిగిలిన అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఉదయం 9-30 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేసిన నవ్యాంధ్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం.




పాములపాడు ఫిబ్రవరి 22 పల్లె వెలుగు ):-నవ్యాంధ్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు- కేయన్ వీ.ప్రభాకర్ ఆధ్వర్యంలో తుమ్మలూరు గ్రామానికి చెందిన చాంద్ భాష బాస్కర్ రెడ్డి లకు దోర్నాల ఆర్డిటి సంస్థ నుండి రెండు (ట్రై సైకిల్స్) మూడు చక్రాల సైకిళ్లు ఇప్పించినందుకు, వారు ప్రభాకర్ కి మరియు ఆర్డిటి సంస్థ వారికి దన్యవాదములు తెలియజేశారు. గత సంవత్సరం ఆగష్టు-27వ తేదిన క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ కి దోర్నాల ఆర్డిటి సంస్థ డాక్టర్స్ మనోజ్, పాల్ లు వారిని పరిశీలించి, అన్ని రకాలుగా అర్హులైన వారి పేర్లు నమోదు చేసుకొని, పాములపాడు మండలంలోని,తుమ్మలూరు గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి,చాంద్ భాష లకు మూడు చక్రాల సైకిళ్లు ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. నవ్యాంధ్ర వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేయన్ వీ..ప్రభాకర్ దోర్నాల ఆర్డిటి సంస్థ వారితో మాట్లాడి సైకిళ్లు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా దోర్నాల ఆర్డిటి సంస్థ వారికి నవ్యాంధ్ర వికలాంగుల సంక్షేమ సంఘం తరపున కెవిన్వి. ప్రభాకర్, చాంద్ బాషా, భాస్కర్ రెడ్డి, తదితరులు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే గిత్త , మండ్ర శివనందారెడ్డి లను కలిసిన ఏబీయం పాలెం టీడీపీ నాయకులు




నందికొట్కూరు ఫిబ్రవరి 23 పల్లె వెలుగు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి మండ్రా శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యలను ఆదివారం పట్టణ ఏబీయం పాలెం టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్ , అడివప్ప,ఎస్సీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోల్లెద్దుల రాజన్న, తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ కుమార్, గుండెపోగు కిరణ్ , చిన్న వంశీ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్ ఏబీయం పాలెం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, టిడిపి నేత మండ్రా శివానందరెడ్డి ల ద ృష్టికి తీసుకెళ్లారు.

# జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశం

విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 23 పల్లె వెలుగు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన మొదలైన జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాన్ని వివరించారు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

లినాదెండ్ల మనోహర్ స్వాగతోపన్యాసం చేశారు. సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామ

క ృష? మండలి బుద్ధ ప్రసాద్ మంత్రి శ్రీ దుర్గేష్ తమ చట్ట సభల అనుభవాలు పంచుకున్నారు



పల్లె వెలుగు

సోమవారం 24-02-2025

# ఆంధ్రప్రదేశ్ వ్యవసాయానికి జీవనాధారం.





**..ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 3 లక్షల 50 వేల కోట్ల నిధులు అందించిన బిజెపి.**

**...యాలూరులో వైసిపి కంచు కోటను బద్దలు కొట్టిన అభిరుచి మదు.**

**...బిజెపి అభివృద్ధి చూసి పార్టీలో చేరిన బెక్కెం సోదరులు.**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ వ్యవసాయానికి జీవనాధారం కావడంతో బిజెపి ప్రభుత్వం నిధులు వరదలా పరిస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు. గోస్పాడు మండలం లో మెజర్ పంచాయితీ అయినా యాలూరు గ్రామానికి చెందిన వైసిపి ప్రముఖ నాయకులు ఉప సర్పంచ్ బెక్కెం నాగేశ్వర రెడ్డి, బెక్కెం రామచంద్రా రెడ్డి,జెట్టి గోకారి,బోరం శేఖర్,ఉప్పల్ నాగేశ్వర రావు,బత్తుల సుబ్బారెడ్డి,దేవాదాయ చైర్మెన్ ఎల్లా ఈశ్వర్ రెడ్డి,బోయపాటి మగ్బుల్ హుస్సేన్,వెక్కెం సిద్ధి వేంకటేశ్వర రెడ్డి,జెట్టి చిన్న హుస్సేన్,ఆలపాటి మురళీ కృష?,నెక్కంటి జగన్,బుగ్రి నాగేష్,వార్డ్ మెంబర్ మలిశెట్టు వేంకటేశ్వర రావు,వార్డ్ మెంబర్లు,గురాప్ప నాయుడు,రాసి పోగుల రాజు,బిపి రామచంద్రా రెడ్డి,జి నాగరాజులు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.అంతకు ముందు గ్రామంలో జాతర జరుగుతుందా అన్న రీతిలో పురవీధుల్లో ప్రజలు బిజెపి నాయకుల వెంట బారులు తీరారు.గ్రామంలో అడుగడుగునా డప్పుల వాయిద్యాల నడుమ పూలవర్షం కురిపిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదం చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో అభిరుచి మదు యాలూరు నాయకులను సాదరంగా ఆహ్వానిస్తూ కండువాలు వేశారు. వైసిపి నాయకుల కంచుకోట ను అభిరుచి మదు బద్దలు కొట్టారు.ఈ సందర్భంగా అభిరుచి మదు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయానికి జీవనాధారం కావడంతో బిజెపి పేదలు నిధులు వరదలా పారిస్తున్నారని పేర్కొన్నారు.పాడిపంటలకు ఆదర్శ గ్రామం యాలురు లోప్రదన నాయకులు పార్టీలో చేరడం బిజెపి కి బలం చెకూ రిందని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలు అభివృద్ధి చేస్తాం ఓటు వేయండి అని మాయ మాటలు చెప్పి గద్దె ఎక్కి అభివృద్ధి మరచిపోతున్నారని విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టకుండా అభివృద్ధి చేసి ఓట్లు వేయించుకున్నారని గుర్తుచేశారు.10 ఏళ్లలో దేశంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశారన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాయి ఒక్క బిజెపితోనే సాధ్యం అన్నారు.దేశంలో పార్టీలు అభివృద్ధిని మరిచి అవినీతిలో కూరుకుపోయాయని విమర్శించారు. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక భాగమే అని కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో వెనుక పడకుండా అభివృద్ధికి 3 లక్షల 50 వేల కోట్ల నిధులు బిజెపి ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు.దేశంలోని 20 రాష్ట్రాల్లో బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లో బిజెపి ప్రభుత్వం ఏపి అభివృద్ధికి కోట్లాది రూపాయలు అందించడం మనము చేసుకున్న అదృష్టం అన్నారు.అదుతేమైన రాజదాని నిర్మాణం 100 సంవత్సరాలు ఆదర్శంగా తీర్చిదిద్దాలని కేంద్రం భారీ నిధులు అందించిందని అన్నారు.ఆంధ్ర రాష్ట్రం భారతావనికి అన్నపూర? లాంటిదన్నారు.సాగు,త్రాగు నీటి వ్యవసాయానికి ఇబ్బందులు కలగకుండా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు అందిస్తుందని అన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వేల కోట్లు అందించిందని అన్నారు.విశాఖ ఉక్కు ,ఆంధ్రుల హక్కుగా భావించి 12 వేల కోట్లు నిధులు ఇచ్చి అడుకుందని అన్నారు.ఉద్యోగ భద్రత ఇస్తూ కొత్తవారికి ఉద్యోగ కల్పనకు బిజెపి సహాయ సహకారాలు అందించిందన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,జాతీయ రహదారులు, విమానాశ్రయాలు,ఓడరేవులు రావడానికి బిజెపి ప్రభుత్వం ముఖ్య కారణం అన్నారు.గత ప్రభుత్వ హయంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నా భయపడే పరిస్థితి లో కొన్ని పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు పారిపోయాయని అన్నారు.కూటమి ప్రభుత్వంలో పారిపోయిన పరిశ్రమలు వచ్చేందుకు బిజెపి ప్రభుత్వ సహాయ సహకారాలతో పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై నంద్యాల జిల్లాల్లో వైసిపి నాయకులు,కార్యకర్తలు చేరడం శుభసూచకం అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ,గ్రామీణ ప్రాంతాలకు చెందిన బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కోవెలకుంట్లలో యదేచ్ఛగా మద్యం ఉల్లంఘనలు

### అనధికార సిట్టింగ్ రూములు

బనగానపల్లె ఫిబ్రవరి 23 పల్లె వెలుగు కోవెలకుంట్ల పట్టణంలో మద్యం ఉల్లంఘనలు యదేఛగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వము ఇటీవల కోవెలకుంట్ల పట్టణంలో 5 మద్యం దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేసింది. లైసెన్సు పొందిన మద్యం దుకాణ యజమానులు దుకాణాల పక్కనే పర్మిట్ రూములు ఏర్పాటు చేశారు. మద్యం కొనుగోలు చేసుకున్న వారిని పర్మిట్ రూములలో మద్యాన్ని సేవించేందుకు మద్యం దుకాణదారులు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. వారు కూర్చునేందుకు కుర్చీలు, బల్లలు, వాటర్ ప్యాకెట్లు తినుబండారాలు విక్రయిస్తున్నారు. ఐదు మద్యం దుకాణాల వద్ద ఈ తతంగం యదేచ్ఛగా కొనసాగుతున్న సంబంధిత అధికారులు అటువైపు వెళ్లడం మానేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. మద్యం షాపుల యజమానులు అధికార పార్టీకి చెందిన నాయకులు కావడంతో అబ్కారీ శాఖ వారు మద్యం షాపు యజమానులతో ఒక ఒప్పందానికి వచ్చి ఈ పర్మిట్ రూములను నడిపిస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. కోవెలకుంట్ల పట్టణంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు లైసెన్సు పొందిన యజమానులు ఒక్కో షాపునకు 55 లక్షల రూపాయలు ధరావతు చెల్లించారు. అయితే రిటైల్ వ్యాపారులకు మొదట్లో ప్రభుత్వం 20% మార్జిన్ గా ఇస్తామని చెప్పారు. లైసెన్సులు పొందిన తరువాత ఆ మార్జిన్ ను ప్రభుత్వం 10% తగ్గించారు. ఈ పరిస్థితుల్లో మద్యం షాపు యజమానులు గగ్గోలు పెట్టగా ఇటీవల ప్రభుత్వము మార్జిన్ ను 14.5% పెంచింది. అయితే కోవెలకుంట్ల పట్టణంలో వైన్ షాప్ బార్ అండ్ రెస్టారెంట్ కు గత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ పరిస్థితుల్లో నూతనంగా మద్యం దుకాణానికి లైసెన్సులు పొందిన యజమానులు ఆ బార్ అండ్ రెస్టారెంట్ షాపును తలదన్నే విధంగా తమ దుకాణాల వద్ద అనధికారిక పర్మిట్ రూములను ఏర్పాటు చేసి మద్యాన్ని తాపిస్తున్నారు. అయితే కోవెలకుంటలో ఒక షాపుకు మాత్రమే బార్ అండ్ రెస్టారెంట్ కు సిట్టింగ్ పర్మిషన్ ఉండగా నూతనంగా వచ్చిన ఐదు షాపుల్లోనూ సిట్టింగ్ పర్మిషన్ యదేఛగా కొనసాగుతున్నది దీని అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ పోలీసులు నాయకులతో కుమ్మక్కైనారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మద్యం దుకాణంలో పర్మిట్ల విషయంలో ఉన్నతాధికారులే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.



## ప్రశాంతంగా 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలు

**పేపర్ -1 పరీక్షకు 86.99 శాతం మంది అభ్యర్థులు హాజరు.**

**పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం మంది అభ్యర్థులు హాజరు.**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.**

కర్నూలు ఫిబ్రవరి 23:- పల్లె వెలుగు జిల్లాలోని 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్-%××% పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డు సెయింట్ జోసెఫ్ కాలేజీ లో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- %××% పరీక్షల తీరును జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పరిశీలించారు,స్థానిక ఏ క్యాంప్ మాంటే సోరి స్కూల్ మరియు ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల లలో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- %××% పరీక్షల తీరును జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10.00 గంటల నుంచి 12:30 గంటల వరకు,గ్రూప్-%××% పరీక్షలు, పేపర్ -2 మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5 .30 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-%××% పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఉదయం జరిగిన గ్రూప్- %××% పరీక్షలు పేపర్ -1 పరీక్షకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 8693 మంది అభ్యర్థులు హాజరైనారు అని అన్నారు.మధ్యాహ్నం 3.00 నుండి 5 .30 వరకు పేపర్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేపర్ -2 పరీక్షలకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 8678 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అన్నారు.పేపర్ -1 పరీక్షకు 86.99 శాతం అభ్యర్థులు, పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం అభ్యర్థులు హాజరైనారని తెలిపారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా, ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని కలెక్టర్ తెలిపారు.



## పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం

**విజయవంతంగా 53వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..**



నంద్యాల జిల్లా:- కోవెలకుంట్ల ప్రతినిధి:-ఫిబ్రవరి 23 .పల్లె వెలుగు కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో 53వ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేస్తున్న డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమనీ అన్నారు. ఆయనకు తన తండ్రి ఇచ్చిన 10 ఎకరాల స్థలాన్ని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్నారని అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. 53వ మెగా వైద్య శిబిరంలో 1300మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యా దులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

## ఇండియా-పాక్ మ్యాచ్ ను వీక్షించిన మంత్రి నారా లోకేష్, ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని



విజయవాడ : చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 23 పల్లె వెలుగు ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఇండియా-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ను ఏసిఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ,విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో వీక్షించారు. మంత్రి నారా లోకేష్,విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) టీమిండియా జెర్సీ లు వేసుకుని మ్యాచ్ ను తిలకించారు. వీరితో పాటు ఈ మ్యాచ్ ను వీక్షించిన వారిలో ఏసీఏ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్, డైరెక్టర్ సుకుమార్ వున్నారు.

## సోమవారం శాసనసభ లో 47వ మండల సమావేశం

అమరావతి: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 23 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 47వ మండలి సమావేశం, 16వ శాసనసభ మూడవ సమావేశ ఏర్పాట్లకు సంబంధించి ఆదివారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష? రాజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశపు ముఖ్యాంశాలు: గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభలో హాజరు కావాల్సి ఉంటుంది. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు (%ూూ%) పాసులు జారీ చేయబడవు. అందువల్ల వారికి ప్రవేశం ఉండదు. సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేయబడింది ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులు శాసనసభ ప్రాంగణంలో అనుమతించరు. కావున, వారు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే భేటీ కావాలి. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోలీసు శాఖకు సహకరించాలని అందరినీ కోరారు సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు జారీ చేశారు అనంతరం మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన టిడిపి నేత మండ్రా,ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

నందికొట్కూరు ఫిబ్రవరి 23 పల్లె వెలుగు అల్లూరు గ్రామానికి చెందిన సయ్యద్ ఖాజాబీ అనే మహిళకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన 37, 378 రూపాయల చెక్కును నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ్రా సురేంద్రనాథ్ రెడ్డి , గిరీశ్వర్ రెడ్డి, బిజినవేముల సర్పంచు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు






## ట్రాఫిక్ పై ప్రత్యేక నిఘా కొరకు డ్రోన్ కెమెరాల వినియోగం.... ట్రాఫిక్ నియంత్రణకు 20 బ్లూ కోట్స్ వాహనాలు 08 రక్షక్ వాహనాల ఎర్పాటు.... బ్రెక్ డౌన్ అయిన వాహనాల తొలగింపునకు టోయింగ్ వెహికల్స్ ఏర్పాటు... అడిషనల్ ఎస్పీ శ్రీ %చీ%.యుగంధర్ బాబు

శ్రీశైలం ఫిబ్రవరి 23 పల్లె వెలుగు నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంధర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శన నిమిత్తం శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ %ఖూూ% గారి ఆదేశాలమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %చీ%.యుగంధర్ బాబు గారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పోలీస్ వారు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీశైలం శిఖరం వద్ద నుండి వద్ద నుండి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం,రామయ్య టర్నింగ్ టోల్గేట్ మరియు శ్రీశైలం లోని పరిసర ప్రాంతాలలో మరియు శ్రీశైలం ముఖద్వారం నుండి సుండిపెంట,లింగాల గట్టు, తెలంగాణ బోర్డర్ వరకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సుమారు 800 మందిని ట్రాఫిక్ నియంత్రణ కొరకు నియమించడం జరిగింది. శ్రీశైలం శిఖరం దగ్గర నుండి శ్రీశైల పరిసర ప్రాంతాలు మరియు తెలంగాణ బోర్డర్ వరకు ట్రాఫిక్ నియంత్రణ కొరకు 08 రక్షక్ వాహనాలు సుమారు 20 బ్లూ కోట్స్ వాహనాలను అనగా సుమారు 40 మంది పోలీస్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహణ కొరకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా నియమించడం జరిగింది. ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 8 డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమైన కూడళ్ల యందు పికెట్స్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీశైలంనకు వచ్చు భక్తులకు పోలీసు వారి సూచనలు దోర్నాల నుండి శ్రీశైలం వరకు ఘాట్ రోడ్డు ఉన్న కారణంగా మీరు వాహనాలలో వచ్చినప్పుడు నైపుణ్యం గల డ్రైవర్లను మీ వెంట తీసుకుని రావాలి. భారీ గూడ్స్ వాహనాలు శ్రీశైలం నకు అనుమతించబడవు. ముఖ్యంగా సాక్షి గణపతి రామయ్య టర్నింగ్ ల వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపరాదు. ఔటర్ రింగ్ రోడ్డు యజ్ఞశాల తదితర ప్రాంతాలలో ఆంధ్ర ,తెలంగాణ, కరా?టక మరియు ఇతర బస్సులు పార్కింగ్ కొరకు విశాలమైన ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డు కొత్త పార్కింగ్ స్థలం నందు కార్లు తేలికపాటి వాహనాలు నిలుపుకొనుటకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగింది. వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటుచేసిన స్థలంలో మాత్రమే మీ వాహనాలను నిలుపుకోవాలి. రోడ్డుకు ఇరువైపులా ఎట్టి పరిస్థితులలో వాహనాలు నిలుపరాదు. ఎవరైనా రోడ్డుపై వాహనాలు నిలిపిన యెడల డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచి వాటిని పోలీస్ టోయింగ్ వాహనం ద్వారా ఇతర ప్రాంతాలకు తొలగించడం జరుగుతుంది.

# కూటమి పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం పాఠశాలలకు పట్టించుకోని ప్రభుత్వం,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 23 కూటమి పాలనలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతోంది. నాడు – నేడు ద్వారా వైకాపా పాలనలో పాఠశాలలు అభివృద్ధి చెందగా, ప్రస్తుతం ఆ పనులు నిలిచిపోయాయని వైయస్ఆర్ సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త బుట్టా శివ నీలకంఠ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. ఆ సమయంలో 8 గదులపై పెచ్చులు ఊడిపోతున్నా, ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థినీలు ప్రాణ భయంతో చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. వైకాపా పాలనలో బాలికల పాఠశాలకు 20 గదులు మంజూరు చేయగా, 8 గదులు పూర్తయ్యాయి. కానీ కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన 12 గదుల నిర్మాణం నిలిచిపోయిందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తరగతి గదుల పైకప్పు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ వంతుగా, విద్యార్థినుల సౌకర్యార్థం బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పనకు నిధులు అందిస్తామని బుట్టా శివ నీలకంఠ తెలిపారు. ఎమ్మిగనూరు ప్రజలకు ఏ అవసరమైనా బుట్టా ఫౌండేషన్ ముందుండి సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ %డ% నియోజకవర్గ యూత్ అధ్యక్షులు: డి. నజీర్ అహమ్మద్,పట్టణ అధ్యక్షులు: కామర్తి నాగేషప్ప,మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్: గడ్డం నారాయణ రెడ్డి,మాజీ నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షులు: విరుపాక్షి రెడ్డి,మాజీ రాష్ట్ర షాప్వెట్వర్క్ కార్పొరేషన్ చైర్మన్: మాచని వెంకటేష్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి: యు.కె. రాజశేఖర్,జిల్లా అధికార ప్రతినిధి: కదిరికోట సునీల్ కుమార్,చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు: ఎం.కె. శివ ప్రసాద్ నియోజకవర్గ ఐ.టి.విభాగం అధ్యక్షులు మాచాని సోమేశ్,షైక్ చాంద్,మహబూబ్ బేగ్,ప్రభాకర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి పాదయాత్ర ప్రారంభించిన ఎంపీ బైరెడ్డి శబరి






ఆత్మకూరు ఫిబ్రవరి23 పల్లె వెలుగు ప్రముఖ శైవ క్షేత్రమైన అష్టాదశ శక్తిపీఠం, జ్యోతిర్లింగం కలసి ఉన్న ఏకైక క్షేత్రం శ్రీశైలానికి శివరాత్రి పర్వదిన సందర్భంగా దర్శించుకునేందుకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి వెంకటాపురం నుంచి పాదయాత్రగా బయలుదేరారు. ఆమె వెంట వందలాదిమంది కార్యకర్తలు, నాయకులు పాదయాత్రగా వెళ్తున్నారు., ఉదయం వెంకటాపురం చేరుకున్న ఆమె కు కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు... అక్కడే ఉన్న మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గోసాయి కట్ట లో ఉన్న ఆంజనేయస్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు... అక్కడి నుంచి శ్రీశైలానికి బయలుదేరారు.. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇప్పటికీ ఐదు సార్లు పాదయాత్రగా బయలుదేరుతున్నా అన్నారు... మనసులో సంకల్పం ఉంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆ దేవదేవుని దర్శించుకోవచ్చు అని అన్నారు.. రెండవ సంవత్సరం పాదయాత్ర చేసేటప్పుడు కాలు ఫ్రాక్చర్ అయినా మనసులో సంకల్పం పెట్టుకొని పాదయాత్ర చేసినందువల్ల ఎలాంటి హాని జరగలేదని ఇంటికి పోయాక నొప్పి అధికమైందని తెలిపారు.. ఇప్పుడు కూడా నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ పాదయాత్ర చేపట్టానన్నారు..



# శ్రీ సద్గురు బండేగురువుల స్వామి రథోత్సవం

## పీఠాధిపతులు బండేగురువు స్వామి ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలు,,,,,



నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 23: నందవరం మండలం పూలచింత గ్రామంలో శ్రీశ్రీశ్రీ సద్గురు బండే గురువుల స్వామి జాతర వైభవంగా సాగింది.జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ప్రతి ఏటా జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.శ్రీ సద్గురు బండేగురుస్వాముల 119 వ ఉత్సవాలు పీఠాధిపతులు బండే గురుస్వామి ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలు నిర్వహించారు. శ్రీ సద్గురు బండేగురువుల స్వామి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవ,శ్రీ బండే గురుమూర్తికి రుద్రాభిషేకం,పది గంటలకు అన్నదాన ప్రసాద కార్యక్రమం,మధ్యాహ్నం రెండు గంటల నుండి పల్లకి,నందికోల సేవ,శ్రీవారి మూలస్థానానికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం జరిగింది.శ్రీ బండే గురువులస్వామి మహారథోత్సవానికి రాష్ట్ర నలుమూల నుంచి కాకుండా తెలంగాణ,కరా?టక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.జాతరకు వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నందవరం ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతరలో ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు

## -మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారికి కౌన్సిలింగ్
## -ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి
## -ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా



నంద్యాల క్రైమ్ . ఫిబ్రవరి 23 . పల్లె వెలుగు:నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావలి ఆలోన్స్ ఆదేశాలమేరకు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మరియు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ/మోటర్ వాహన చట్టం నిబంధనల/గురించి ఆటో డ్రైవర్లకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. యువకులు అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు., ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని తల్లిదండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించాలి. వాహనాలు నడుపుతున్న 34 మైనర్లు ను కనుగొని, వారికి 51,000/- జరిమాన విధించడము జరిగినది.



# జాతీయ అవార్డును అందుకున్న మహానంది ఏపి మోడల్ స్కూల్

## వరుస విజయాలతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శ పాఠశాల




మహానంది ఫిబ్రవరి 23 పల్లె వెలుగు – మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల నుండి జాతీయస్థాయిలో ఎంపికైన ప్రాజెక్టుకు గాను విప్రో ఎర్తియన్ అవార్డ్ ను అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజ సంస్థ అయిన విప్రో లిమిటెడ్ సీఈఓ అనురాగ్ బెహార్ చేతుల మీదుగా అందుకోవడం ఆనందదాయకమని ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు.వేల సంఖ్యలో ప్రవేటు విద్య సంస్థలను సైతం వెనక్కు నెట్టి అగ్ర స్థానంలో నిలిచిన తమ పాఠశాల ప్రాజెక్టు ఈ అవార్డు అందుకోవడం తమ పాఠశాలకే కాకుండా అందరికీ గర్వ కారణమన్నారు.ఈ నెల 22 వ తేదిన బెంగుళూరులోని అజీజ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలో 14 వ అవార్డ్ ల ప్రధానోత్సవ సభను జాతీయ స్థాయిలో ఘనంగా నిర్వహించారు.జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలనుండి మొత్తం 23 ప్రాజెక్టులు ఎంపికకాగా అందులో దక్షిణ భారతదేశం నుంచి ఎంపికైన రెండు ప్రాజెక్టులు మన ఆంధ్రప్రదేశ్ కే దక్కటం మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు.పాఠశాల వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు శైలజ పర్యవేక్షణలో విద్యార్థులు గీతాంజలి,సుజాత, అఖిల, ఆకాంక్ష, జయంత్ కుమార్ ల కృషికి గాను వారు అనురాగ్ బెహార్ చేతుల మీదుగా అవార్డ్ తో పాటు 50 వేల నగదు బహుమతిని అందుకున్నారు.ఈ బృందంతో విప్రో సిఈఓ అనురాగ్ బెహార్ జరిపిన చర్చలో మహానంది క్షేత్రంలోని కోనేరులో గల నీటి స్వచ్ఛత గురించి,అలాగే కొన్ని వేల సంవత్సరాల క్రితం నంద్యాల ప్రాంతంలో సముద్రం ఉండేదని అందుకు సంబంధించిన ఆనవాళ్ళకు బేతంచర్లలోని బిల్లస్వర్గం గుహలే ఆధారమని శైలజ పర్యవేక్షణలో తయారుచేసిన ప్రత్యేక డాక్యుమెంటరీ ద్వారా విద్యార్థులు వివరించగా విద్యార్థుల బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్దన్ రెడ్డి జాతీయ అవార్డ్ సాధించిన బృందాన్ని ప్రశంసించారు.భవిష్యత్తులో సమాజం మరియు ప్రకృతితో మనిషి అనుసంధానం చేసి జీవవైవిధ్యాన్ని కాపాడటానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ ఘన విజయాన్ని సాధించిన పాఠశాల బృందాన్ని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు అభినందించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## - అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్



వేంపల్లె: అవోపా, నవీన్ న్యూరో కేర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత న్యూరో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రజలు వైద్య సేవలు పొందారు. ప్రముఖ న్యూరో వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ ప్రసాద్, దాదాపు 305 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. అవోపా ద్వారా నిర్వహిస్తున్న వివిధ సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అవోపా కార్యవర్గం, మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంచే పట్టువస్త్రాల సమర్పణ



**శ్రీశైలం ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** )మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని (23.02.2025) సాయంకాలం రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర దేవదాయశాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డిగారు స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డితో కలిసి శ్రీస్వామిఅమ్మ వార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సమర్పణ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, అర్చకస్వాములు, వేదపండితులు తదితరులు మంత్రివర్యులకు మరియు శాసనసభ్యుల వారికి స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సమర్పణ సంకల్పం, వస్త్రాలకు పూజాదికాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం మంత్రివర్యులు మరియు స్థానిక శాసనసభ్యులవారు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. కాగా ఎంతో చారిత్రక ప్రసిద్ధి పొందిన శ్రీశైలక్షేత్రంలో ఎందరో చక్రవర్తులు, రాజులు, రాజకుటుంబీకులు మొదలైన వారు ఆయా ఉత్సవ సందరాలేలో శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించేవారని ప్రతీతి. ఈ సంప్రదాయాన్ని



అనుసరించే రాష్ట్ర ప్రభుత్వం ఏటా మహాశివరాత్రి మరియు దసరా మహెూత్సవాలలోనూ శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను అనవాయితీగా సమర్పిస్తోంది. కాగా అంతకు ముందు శ్రీదుర్గామల్లేశ్వరస్వామి, ఇంద్రకీలాద్రి, విజయవాడ తరుపున రాష్ట్రదేవదాయశాఖ కమీషనర్ మరియు దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ కె. రామచంద్రమోహన్ కూడా పట్టు వస్త్రాలు సమర్పించారు.





# డీసిఎం పవన్ త్వరగా కోలుకోవాలి

## – జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె:** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శనివారం హైదరాబాద్ లోని అపోలో ఆస్పత్రిలో స్కానింగ్ తో పాటు మరికొన్ని వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. రిపోర్టులను పరిశీలించిన వైద్యులు ఇంకొన్ని పరిక్షలు అవసరమని సూచించారన్నారు. ఫిబ్రవరి 24 నుంచి మొదలయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పవన్ కళ్యాణ్ హజరైందుకు ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. డీసిఎం పవన్ గత కొద్ది రోజులుగా నడుము నొప్పితో బాధపడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని ఆయన వెల్లడించారు.

# మానవతకు బీరువ వితరణ

## – దాతల సహకారం ఎనలేనిది

## – మండలశాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి



**వేంపల్లె:** సమాజంలోని అభాగ్యులకు, అనాధలకు, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మానవత స్వఛరేద సేవా సంస్థకు దాత బీరువ వితరణ చేసినట్లు వేంపల్లె మండలశాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ఆదివారం మానవత అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్ ఆధ్వర్యంలో మాసాంతర సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మానవత లక్ష్యాలు, దిశానిర్దేశాలు, పలు సేవా అంశాలపై చర్చించారు. అలాగే ఫిజియోథెరపి వైద్యుడు, మానవత ఉపాధ్యక్షుడు డాక్టర్ యోగిస్వర్ బాబు తన సొంత నిధులతో బీరువ వితరణ చేయడం పట్ల కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రాంతీయ ఛైర్మన్ చల్లా బాలాజీ, కార్యదర్శి శివ, కోశాధికారి శ్రీకళ, సభ్యులు డాక్టర్ రాజారాం, డాక్టర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సురక్షిత మంచినీటి కేంద్రం ప్రారంభం



**మహానంది, ఫిబ్రవరి 23 పల్లె వెలుగు –** మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని అంకిరెడ్డి చెరువు వద్ద నూతనంగా నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రారంభించారు.ఆదివారం గ్రామస్తులు బొజ్జయ్య,రామక ృష?, నరసింహ, మాబువలి ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ..వారి తల్లిదండ్రులు బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ జ్ఞాపకార్ధంగా,తన సొంత రూ.28 లక్షల నిధులతో ఉచితంగా, శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నంద్యాల- ప్రకాశం జిల్లాలకు ప్రయాణం సాగించే ప్రయాణికులతో పాటు, స్థానికులకు ఉచితంగా సురక్షిత మంచినీటి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అడవి ప్రాంతంలో వెళ్లే ప్రయాణికులకు దుప్పిక తీరేందుకు,ఈ నీటిని అందించేందుకు ఈ ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# టమోటామరియు మిర్చి పంటల ను సాగు చేస్తున్న రైతులను ఆదుకోవాలి : గార్లపాటి మద్దిలేటి స్వామి

**ఆంధ్రప్రదేశ్ లో మిర్చి పంటకు కనీస మద్దతు ధర 26 వేలుగా ప్రకటించాలి**

**చంద్రబాబు కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుంది**

**రాష్టములో రైతన్న ఆదుకోవడానికి కేంద్రం ధరల స్థిరకరణ నిదిని ఏర్పాటు చేయాలి**



**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 23** ఆంధ్రప్రదేశ్ లో మిర్చిమరియు టమోటా పంటలను సాగు చేస్తున్న రైతులను వెంటనే ఆదుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రైతులపై కేంద్రానికి ప్రేమ ఉంటే వెంటనే మిర్చి పంటకు కనీస మద్దతు ధర 26 వేలుగా ప్రకటించాలని,లేకుంటే నష్టపోతున్న మిర్చి రైతును ఆదుకొనేల ధరల స్థిరకరణ నిధిని ఏర్పాటు చేయాలనీ

కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ సమన్వయకర్త ఇంచార్జ్ డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి మరియు డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈరోజు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో మిర్చి పంటను మరియు టమాటా పంటలను సాగు చేస్తున్న రైతన్న లు చాలా నష్టపోతున్నారని, మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని, టమాట సాగు చేస్తున్న రైతులకు తీరని కష్టాలు వచ్చి పడ్డాయని, పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక, కనీసం పెట్టుబడి రాక, రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారని, ధరలు పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, మార్కెట్ లో కేజీ టమాట రూ.15 పలుకుతుంటే రైతన్నకు కిలో 3/- లేక 4/- రూపాయలు కూడా దక్కడం లేదని ఎకరాకు రెండున్నర లక్షల పెట్టుబడి పెట్టిన చోట 50 వేలు కూడా ఆదాయం లేక అప్పుల ఊబిలో కూరుక పోతున్నాడనివారు వారు ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతు క్వింటాకు రూ. 15 వేలనష్టంతోఅమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్ళలో కారం కొడుతుందని, మిర్చి రైతులకు 11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్దరించినట్లు గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళదీస్తుందని వారు విమర్శించారు. టమాటా మరియు మిర్చి పంటలు సాగు చేస్తున్న రైతు లను వెంటనే ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.ఈ కార్యక్రమములోడాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్,లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు పి జీవన్ బాబు, ప్యాపీలి మండల అధ్యక్షులు ఎస్. మహేంద్ర నాయుడు, డోన్ మండల అధ్యక్షులు పి. హనుమాన్, డిసిసికార్యదర్శి రాసిపోగుల మల్లికార్జున, డిసిసి సహాయ కార్యదర్శి ఖాజా, కిసాన్ సెల్ డోన్ మండల అధ్యక్షులు జి నాగన్న. లు పాల్గొన్నారు.

# రావణ వాహనసేవ



**శ్రీశైలం ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా (23.02.2025) సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు రావణ వాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో రావణ వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య న ృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత న ృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కరా?టక డోలు) కాళికా న ృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవన ృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు న ృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.





# గద్వాల సుధా మనోహర్ కు డాక్టరేట్




**నంద్యాల ఫిబ్రవరి 23 పల్లె వెలుగు:–** సీనియర్ పాత్రికేయుడు, కవి ,ప్రవచనకర్త, సామాజిక సేవకులు గద్వాల రామక ృష? తనయుడు గద్వాల సుధా మనోహర్ కు అమెరికాకు చెందిన కాలిఫోర్నియా పబ్లిక్ యూనివర్సిటీ నుండి వ్యాపార నాయకత్వం క ృత్రిమ మేధస్సు యంత్ర అభ్యాసము మరియు డిజిటల్ పరివర్తనలో డాక్టరేట్ ప్రధానం చేశారు.కాలిఫోర్నియా పబ్లిక్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ప్రొఫెసర్ డాక్టర్ రఘునాథ పరాక, హై కమిషనర్ ఒమన్ ఎంబసీ, అండ్ ట్రే ఇట్ కమిషనర్ గల్ొకంట్రీస్ ,6 స్టేట్ యూనివర్సిటీ ఎక్స్ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డాక్టర్ కె ఎస్ రానాలు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సుధా మనోహర్ కు అందించారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో సామాన్య కుటుంబంలో పుట్టిన ఎంతో కష్టపడి ఉన్నత విద్యాభ్యాసం చేసి విదేశీ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం ఎంతో ప్రశంసనీయమని పట్టణంలోని ప్రముఖులు,ప్రజలు అభినందనలు తెలిపారు.

# ద్వారకమై భజన మండలి.,.
# షిరిడి సాయిబాబా సన్నిధిలో ఉత్సవంలో

**మల్కాజిగిరి పల్లె వెలుగు: ఫిబ్రవరి 23:** షిరిడిలో బాబా పల్లకి ఉత్సవంలో పాల్గొన్న ద్వారకమై భజన మండలి.,. మహారాష్ట్ర లోని ప్రసిద్ధ శిరిడి పుణ్యక్షేత్రంలో సాయి ఆరాధన క్షేత్రం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్లకి ఉత్సవం ఊరేగింపులో వినాయక నగర్ ద్వారకమై భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. ఒక లక్ష మంది భక్తులకు ఉచిత భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం బాబా అన్న అభిషేకం, భజనలు ఘనంగా జరిగాయి. షిరిడి పుర వీధిలో సాయంత్రం జరిగిన పల్లకి ఉత్సవం విశేషంగా ఆకట్టుకుందని ద్వారకామై భజన మండలి వ్యవస్థాపకులు రామిడి శంకర్ గుప్తా తెలిపారు.



# ములుగు టైగర్ కుమారన్న మరణం మాకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## – నల్లెల కుమార్ స్వామి అన్న రెండవ వర్ధంతి సందరరేగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** ఆదివారం ములుగు జిల్లా కేంద్రములో క్రీ శే కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్లేల కుమారస్వామి రెండవ వర్ధంతి సందరరేగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించిన మంత్రి వర్యులు సీతక్క



ఈ సందరరేగా మాట్లాడుతూ కుమారాన్న మరణం ములుగు జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని సుదీరె కాలం ములుగు ప్రజలకు సర్పంచ్ గా ఎంపిపి గా జిల్లా అధ్యక్షులు గా కూడా ఎనలేని సేవ చేశాడని కొనియాడారు. అన్న అని అంటే నేను ఉన్నానని పేదల కోసం కొట్లడిన వ్యక్తి కుమరాన్న తెలంగాణ ఉద్యములో ములుగు జిల్లా సాధనలో ఆయన పాత్ర చాలా కీలకం అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రామప్ప రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న మంత్రి వర్యులు సీతక్క







**- మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలి**

**- జిల్లా లోని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలి**

**- ఆధ్యాత్మిక శోభతో ఘనంగా శివరాత్రి వేడుకలు**

**- భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నీ ఏర్పాట్లు పూర్తి**

**- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23 పల్లె వెలుగు ఆదివారం ములుగు జిల్లా వేంకటాపూర్ మండలం లోని పాలంపేట రామప్ప రామలింగేశ్వర స్వామి నీ దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 28 వరకు మహా శివరాత్రి జాతర సందరరేగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం అని భక్తులకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు జాతర సందరరేగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు లు చేయడం జరుగుతుంది అని కావున రామప్ప కు పెద్ద ఎత్తున తరలి రావాలని మంత్రి గారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వివాహానికి హాజరైన టిడిపి నాయకులు



నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 23 టిడిపి నాయకుడు బ్రహ్మానంద రెడ్డి కుమారుడి వివాహమునకు హజరైన మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్ హలహర్వి టిడిపి నాయకులు నారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, సాదిక్ మరియు డానియల్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల నిరసనలు జయప్రదం చేద్దాం..

### టి డబ్ల్యూ జే ఎఫ్ మల్కాజిగిరి నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి సత్య



మల్కాజిగిరి, పల్లె వెలుగు ఫిబ్రవరి 23: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న జరగనున్న కలెక్టరేట్ వద్ద ధర్నాను జర్నలిస్టులు జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ మల్కాజిగిరి నియోజక వర్గం కమిటీ ప్రధాన కార్యదర్శి సత్య కోరారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీమ్, చిన్న మధ్యతరగ పత్రికలకు గుర్తింపు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను గత దశాబ్ద కాలంగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు పెడుతున్న పాలకులు పెడచెవిన బెడుతూ జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. 2014 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా దాటవేస్తూ వచ్చిందని తప్పుపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి. అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని వాటిని పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న భారీ ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# పత్తి మరియు మిర్చి పంటలను సిసిఐ అండ్ మార్కెపెడ్ ద్వారానే కొనుగోలు చేయాలి



**పత్తి పంటను సీసీఐ ద్వారా మిర్చి పంటను మార్కొఫెడ్ ద్వారా క్వింటాకు 25 వేలు ధర చెల్లించి కొనుగోలు చేయాలని**

**తెలంగాణ రాష్ట్ర మంత్రి గౌరవ సీతక్క కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా.**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23 పల్లె వెలుగు ములుగు జిల్లాలో సుమారు 20,000 ఎకరాలలో పత్తి పంట సాగు అవుతుందన్నారు. సిసిఐ గత రెండు నెలలుగా కొనుగోలు చేసి. ఇప్పుడు గత వారం రోజులుగా బంద్ చేయడం మూలంగా రైతులు స్థానిక వాకారస్తులకు అమ్ముకొని మద్దతు ధర రాక నష్టపోతున్నారన్నారు. సీసీఐని పునరుద్ధరించి రైతుల వద్ద ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని మనవి చేసినారు. ములుగు జిల్లాలో సుమారు 25 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగుతుందన్నారు. మిర్చికి ఎకరానికి సుమారు రెండు లక్షల పెట్టుబడితో ఖర్చవుతుంది అన్నారు. మార్కెట్లో గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలు చేసుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. కావున మిర్చి పంటను మార్కొఫెడ్ ద్వారా కొనుగోలు చేసి కింటాకు 25వేల ధర చెల్లించాలని. ములుగు ప్రాంతంలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినారు. వినతి పత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు. బోడ రమేష్ గొంది సాంబయ్య తిరుపతి రామయ్య పాల్గొన్నారు.



# ఆ దేవుని ఆశీస్సులు గ్రాడ్యుయేట్ ఓటర్ల దీవెనలతో ప్రమాదం నుండి బయటపడ్డాను పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



పల్లె వెలుగు ఫిబ్రవరి 23: తన ఆరోగ్య పరిస్థితి పూర్తి నిలకడగా ఉందని ఎవరు ఆందోళన చెందవద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు ఆదివారం నాడు కరీంనగర్ లోని ఆసుపత్రిలో మీడియా సమావేశం నిర్వహించారు దేవుని ఆశీస్సులు గ్రాడ్యుయేట్ ఓటర్ల దీవెనలతో ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డానని చెప్పారు ఫోన్లో అందుబాటులో లేకపోతున్నానని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అండగా ఉండాలని కోరారు పూర్తిగా కోలుకున్న వెంటనే అందరిని నేరుగా వచ్చి కలుస్తానని అన్నారు ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి తన విజయానికి కృషి చేయాలని అన్నారు.





# కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు నియామక పత్రాలు అందజేత.





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు 23: మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి ,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమ లత, తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ చెందిన కట్ట మీనా కుమారి ని మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా నియమించారు.లి ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (%=రూ%)మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమ లత చేతుల మీదుగా మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్ట మీనా కుమారి కిలి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని)గారు,ధర్మకర్తలు వలందాస్ మురళి గౌడ్ ,నానిగళ్ళ హరిగోపాల్ ,మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మా రెడ్డి ,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

### సంఘటన స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృషా?రావు

### ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి సొరంగంలోని వెళ్లిన మంత్రి జూపల్లి





నాగర్ కర్నూల్ పల్లె వెలుగు ఫిబ్రవరి 23 : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలు లోపలికి వెళ్లాయి. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృషా?రావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ.. అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృషా?రావు కూడా లోకో ట్రైన్ లో సొరంగంలోకి వెళ్లారు. సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని మంత్రి జూపల్లి కృషా?రావు వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. కూలిన మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలు శ్రమిస్తున్నాయని మంత్రి జూపల్లి. ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ (%టీబీఎం%) వరకూ సహాయక బృందాలు చేరుకున్నాయని, కార్మికులను రక్షిస్తామని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com